




# విజయభాను

విశాఖపట్నం, శనివారం 26-08-2023 | VIJAYABHANU DAILY * VISAKHAPATNAM | సంపుటి : 47 సంచిక : 278 పేజీలు : 08 వెల : 1 రూపాయి


# గిరిపుత్రుల జీవితాల్లో ఉన్నత విద్యాకాంతులు

- గుండెల్లో పెట్టుకున్న నా గిరిజనజాతికి రుణపడి ఉంటా - రూ.834 కోట్లతో గిరిజన కేంద్రీయ విశ్వవిద్యాలయం

- శంకుస్థాపన చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి

- భాగస్వామ్యం అయిన కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్





విజయనగరం / సాలూరు (విజయభాను న్యూస్) : సాలూరు నియోజకవర్గంలో రూ.834 కోట్లతో ఏర్పాటు చేయనున్న కేంద్రీయ గిరిజన విశ్వ విద్యాలయ నిర్మాణ పనులకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ మహోత్తర కార్యక్రమంలో కేంద్ర విద్యా, నైపుణ్యాభివృద్ధి & వ్యవస్థాపకత శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ భాగస్వామ్యమయ్యారు. సాలూరు నియోజకవర్గ పరిధిలోని మెంటాడ మండలం చినమేడపల్లి వద్ద ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని ఆవిష్కరించి నిర్మాణ పనులకు ముఖ్యమంత్రి లాంఛనంగా శంకుస్థాపన చేశారు. కేంద్ర మంత్రితో కలిసి కొబ్బరికాయ కొట్టి పనులకు అంకురార్పణ చేశారు. రూ.834 కోట్లతో చేపడుతున్న ఈ ప్రాజెక్టును మూడు సంవత్సరాలలో పూర్తి చేసి గిరిజన విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపుతామని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా ముందుగా హెలికాప్టర్ ద్వారా మెంటాడ మండలం చినమేడపల్లి చేరుకున్నారు.

అక్కడ ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని ఆవిష్కరించి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అక్కడ నుంచి దత్తిరాజేరు మండలం మరడాం వద్ద ఏర్పాటు చేసిన సభాస్థలికి నేరుగా హెలికాప్టర్ ద్వారా చేరుకున్నారు. అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో

తరువాయి 5లో..



## అంతర్జాతీయ కోర్సులు ప్రవేశపెడతాం

కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ మాట్లాడుతూ.. ప్రధాని మోదీ, సీఎం జగన్ చొరవతో గిరిజన వర్సిటీ సాధ్యమైంది. రూ. 2వేల కోట్లతో గిరిజన యూనివర్సిటీ ఏర్పాటవుతోంది. గిరిజన ప్రాంతంలోనే వర్సిటీ పెట్టాలని సీఎం జగన్ తలచారు. రాయ్‌పూర్ నుంచి విశాఖ వరకు ఆరులైన్ల రోడ్డు ఏర్పాటవుతోంది. పేదల గృహాల కోసం కేంద్రం రూ.లక్షా 20వేల కోట్లు ఖర్చు చేస్తోంది. మా పార్టీలు వేరైనా

తరువాయి 2లో..

# నీట్ విద్యార్థులకు గీతం బంపర్ ఆఫర్



సాగర్‌నగర్ **(విజయభాను న్యూస్) :** దేశంలో తొలిసారిగా ప్రతభను ప్రోత్సహించడానికి గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఎంబిబిఎస్‌లో ప్రవేశం పొందే వారికి బంపర్‌ఆఫర్‌ను ప్రకటించింది.

నీట్‌లో ర్యాంక్ సాధించిన వారికి భారీగా ఫీజులో రాయితీ ప్రకటించింది. వైద్య కళాశాలలో పేమెంట్ సీటుగా దాదాపు కోటి రూపాయలు ఫీజు నిర్ణయిస్తుండగా ఆశ్చర్యం కలిగించే విధంగా రివర్స్‌లో గీతం ఫీజు తగ్గించడం విశేషం. ఈ విషేషాలపై జిమ్సర్ వైద్య కళాశాల ఆసుపత్రిలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ప్రోవైస్ ఛాన్సలర్ డాక్టర్ బి.గీతాంజలి వివరాలను వెల్లడించారు.

ఈ ఏడాది నీట్ అండర్ గ్రాడ్యుయేట్ 2023 పరీక్షలో జాతీయ స్థాయిలో దాదాపు 11 లక్షల 45 వేల మందికి పైగా విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని ఆమె తెలిపారు. జిమ్సర్ వైద్య కళాశాల ద్వారా ప్రతిభను ప్రోత్సహించడానికి నీట్ ర్యాంకర్లలో ఒక లక్ష 50 వేల లోపు ర్యాంక్ సాధించిన వారికి 50 శాతం మేర ఫీజులో రాయితీని స్కాలర్‌షిప్ రూపంలో తగ్గించనున్నట్లు వెల్లడించారు. అలాగే 3 లక్షల లోపు ర్యాంకు సాధించిన వారికి 25 శాతం ఫీజు రాయితి, 4 లక్షల 50 వేల లోపు ర్యాంకు సాధించిన వారికి 15 శాతం ఫీజు రాయితి, 6 లక్షల లోపు ర్యాంకు సాధించిన వారికి 10 శాతం ఫీజు రాయితి ఉంటుందన్నారు. గీతంలో ప్రవేశం పొందాక ఏటా జరిగే ఎంబిబిఎస్ వార్షిక పరీక్షలలో 65 శాతం పైన మార్కులు సాధించిన వారికి ఫీజు రాయితీ కొనసాగిస్తామన్నారు.

గీతంలో 150 ఎంబిబిఎస్ సీట్లకు నేషనల్ మెడికల్ కౌన్సిల్ (ఎన్ఎమ్‌సి) అనుమతి ఇచ్చిందని ప్రో వైస్ ఛాన్సలర్ తెలిపారు. గీతంలో ప్రవేశం పొంద గోరే నీట్ ర్యాంకర్లు మెడికల్ కౌన్సిలింగ్ కమిటి పోర్టల్ ద్వారా ముందుగా తమ వివరాలను రిజిస్టర్ చేసికోవలసి ఉంటుందన్నారు. ప్రవేశాలు మెడికల్ కౌన్సిలింగ్ కమిటి నిబంధనలకు అనుగుణంగా ఉంటా యన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న జిమ్సర్ డీన్ డాక్టర్ ఎస్పిరావు, జిమ్సర్ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జ్యోతి పద్మజ వైద్య విద్యలో అనుసరిస్తున్న ఉన్నత బోధన, పరిశోధన విధానాలను వివరించారు. అలాగే వైద్య విద్యార్థులకు అధునాతన వైద్య పరికరాలతో శిక్షణ ఇస్తున్నామని తెలిపారు.

# మా బంధం పురాతనమైనది.. బలమైనది : మోడీ

## 40 ఏళ్లలో తొలిసారి.. గ్రీస్‌లో పర్యటించిన భారత ప్రధాని

ఏథెన్స్ : గ్రీస్‌తో భారత్‌కున్న సంబంధం పురాతనమైనది.. ఎంతో బలమైనది అని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. శుక్రవారం మోడీ గ్రీస్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా గ్రీస్ ప్రధాని కిరియాకోస్ మిత్సోటాకిస్‌తో కలిసి ప్రధాని మోడీ సంయుక్తంగా ఓ పత్రికా ప్రకటనను విడుదల చేశారు. 'ప్రపంచంలోని పురాతన నాగరికతలు, ప్రజాస్వామ్య సిద్ధాంతాలు, వాణిజ్య సాంస్కృతిక సంబంధాల వంటి విషయాల్లో గ్రీస్, భారత్ దేశాల మధ్య ఒకేరకమైన పోలిక ఉంది. గ్రీస్‌తో మాకున్న సంబంధం ఏళ్ల క్రితం నాటిది. బలమైనది' అని మోడీ ఈ ప్రకటనలో తెలిపారు. అలాగే ఇందిరాగాంధీ ప్రధానిగా ఉన్న సమయంలో 1983లో గ్రీస్‌లో పర్యటించారు. ఆ తర్వాత దాదాపు 40 ఏళ్ల కాలంలో ఏ ఒక్క ప్రధాని గ్రీస్‌లో

తరువాయి 2లో..



## అనుమతులు లేని మరమ్మతులు చేపట్టడమే కారణం


### ఒడిశా రైలు దుర్ఘటన.. కీలక వివరాలు వెల్లడించిన సీబీఐ



వార్త 2లో

## సీఎం జగన్ ఇసుక దోపిడీ రూ.40వేల కోట్లు : చంద్రబాబు

తెదేపా అధినేత చంద్రబాబు



వార్త 2లో




# దుర్గాలమ్మ ఆలయంలో వరలక్ష్మి వ్రతం పూజలు



మధురవాడ (విజయభాను న్యూస్) : మహా విశాఖ 6 వ వార్డు పరిధి చంద్రంపాలెం జాతర గట్టుపై కొలువైవున్న శ్రీ దుర్గాలమ్మ ఆలయంలో భక్తి శ్రద్దలతో వరలక్ష్మి వ్రతం పూజలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం వరలక్ష్మీ వ్రతం సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు, పట్నాల సుబ్బారావు శర్మ, పట్నాల హరి ప్రసాద్ శర్మ, పట్నాల మూర్తి శర్మ, హరి స్వామి, శంకర్ స్వామి అమ్మవారికి నిత్యార్చనతో పూజలతో ప్రారంభించి, ప్రత్యేక కుంకుమార్చన, పుష్పార్చన, మొదలగు పూజ కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు అమ్మవారి దర్శనం కల్పించి పి.వి.జి.అప్పారావు దంపతులు ఏర్పాటు చేసిన తీర్థ ప్రసాదాలు అందించారు.

ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త పిల్లా చంద్రశేఖర్, సింహాచలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులు పిల్లా కృష్ణమూర్తి పాత్రుడు, పిల్లా సూరిబాబు, నాగోతి తాతారావు, పిల్లా శ్రీనివాసరావు, పిల్లా వెంకటరమణ, పోతిన పైడిరాజు, పిల్లా రమణ, యస్. రాంబాబు, పిల్లా మోహన్ శివ కృష్ణ, కేశనకుర్తి అప్పారావు, గ్రామా పెద్దలు, స్థానికులు, అధికసంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# అందుబాటులోకి హెూండా డియో 125




మధురవాడ (విజయభాను న్యూస్) : కాలానుగుణంగా ద్విచక్ర వాహనాల్లో పెను మార్పులు సంతరించుకుంటున్నాయని ఈ నేపద్యంలోనే అందరి అభిరుచికి తగినట్లుగా హెూండా డియో 125 ని రూపొందించామని ఉత్తరాంధ్ర మూడు జిల్లాకు సేల్స్ మేనేజర్ ఎల్.ప్రసాద్ తెలిపారు. శుక్రవారం మధురవాడ సీతా ఫ్రైమ్ హెూండా లో డియో 125 ద్విచక్ర వాహనాన్ని ఆయన లాంచనంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు రకాలలో డియో 125 ప్రజల ముందుకు తీసుకు వచ్చామని రిమోట్ యాక్సెస్ ద్వారా పనిచేసేది ఒకటి నార్మల్ కీ తో పనిచేసే విధంగా మరొకటిని రూపొందిం చామని ఈ సందర్భంగా ప్రసాద్ తెలిపారు. హెూండా కి సంబంధించిన ఇతర ఉత్పత్తుల లాగే డియో 125 ని కూడా ఆదరించాలని కోరారు. ఈ సందర్భంగా సీతా ఫ్రైమ్ హెూండా చైర్మన్ వాసిరెడ్డి వంశీ మాట్లాడుతూ ద్విచక్ర వాహనాలలో ప్రజలను ఆకర్షించే విధంగా ఎప్పటికప్పుడు హెూండా కంపెనీ మార్పులు చేస్తూ ప్రజల్ని ఆకర్షిస్తుందని. అలాగే ఈ యొక్క డియో 125 ద్విచక్ర వాహనం మెరుగైన ఫీచర్స్ తో మన ముందుకి వచ్చిందని, మంచి మైలేజీ తో నెంబర్ వన్ ద్విచక్ర వాహనంగా డియో 125 నిలిచిపోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

అలాగే ఈ యొక్క డియో 125 ద్విచక్ర వాహనాన్ని టెస్ట్ డ్రైవ్ చేయడానికి మా యొక్క సితా ఫ్రైమ్ హెూండా మధురవాడ లో ఉన్న షోరూం ని ప్రజలందరూ సందర్శించాలని ఈ సందర్భంగా కోరారు. కార్యక్రమంలో సీతా ఫ్రైమ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పొనుగుటివలసలో గడపగడపకు మన ప్రభుత్వం



రాజాం (విజయభాను న్యూస్) : రాజాం మున్సిపాల్టీ పరిధిలో పొనుగుటివలస గ్రామంలో శుక్రవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. రాజాం ఎమ్ఎల్ఏ కంబాల జోగులు ఇంటింటికి వెళ్లి లబ్దిదారులకు బుక్ లెట్ లు అందించారు. సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్ని వర్గాల ప్రజలకు పార్టీలతో సంబంధం లేకుండా సంక్షేమ పథకాలు అందిస్తున్నారని అన్నారు. ఈకార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ రాజాం టౌన్ కన్వీనర్ పాలవలస శ్రీనివాసరావు, శాసపు వేణుగోపాలనాయుడు, రెడ్డి సురేష్ కుమార్, మున్సిపల్ కమిషినర్ డీటీవీ కృష్ణారావు, శానిటరీ ఇనెస్పెక్టర్ సీహెచ్.ప్రసాద్, పలుశాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రావణమాన పూజలు



రాజాం (విజయభాను న్యూస్) : పట్టణంలో పలు ఆలయాలు శుక్రవారం భక్తులతో కిటకిటలాడాయి. శ్రావణ శుక్రవారం కావడంతో అధికసంఖ్యలో భక్తులు ఆలయాల్లో పూజల్లో పాల్గొన్నారు. భక్తుల రద్దీతో ఆలయాలు దర్శనమిచ్చాయి.

# ఆంజనేయ స్వామి ఆలయ పున : నిర్మాణానికి భూమి పూజ



పరవాడ:-నేడు ఉదయం 11:11గంటలకు పరవాడ సంతబయలు వద్ద అభయ ఆంజనేయస్వామి వారి ఆలయం పునర్నిర్మాణానికి ప్రముఖ సిద్ధాంతి శ్రీమాన్ రేజేటి రామాచార్యులు(రాంబాబు) ఆధ్వర్యంలో పరవాడ ఎంపీపీ పైల పద్మలక్ష్మి శ్రీనివాస్ దంపతులు,పరవాడ సర్పంచ్ సిరిపురపు లక్ష్మి అప్పలనాయుడు దంపతులు,మాజీ సర్పంచ్ చుక్క లక్ష్మి రామునాయుడు దంపతులు,వైస్ సర్పంచ్ బండారు లక్ష్మి రామారావు దంపతులు చే శంఖుస్థాపన మహెూత్సవ కార్యక్రమంనిర్వహించబడుతుందని సర్పంచ్ సిరిపురుపు అప్పలనాయుడు పేర్కొన్నారు.. ఈ కార్యక్రమానికి పరవాడ గ్రామంలో గల ప్రజలు,భక్తులు,యువజనులు పంచాయతీ కార్యవర్గ సభ్యులు అందరూ ఉదయం 10 గంటలకల్లా సంతబయలు వద్దకు చేరుకొని శంఖుస్థాపన కార్యక్రమంలో పాల్గొని శ్రీ అభయ ఆంజనేయస్వామి వారి కృపకు పాత్రులు కాగలరని ఈ సందర్భంగా ఆయన కోరారు..

# ఈనెల 27న సుషుమ్న క్రియా యోగ సాధన దీక్షా కార్యక్రమం

ప్రపంచ గురువులు ఆత్మానందమయి అమ్మ రాక



కాకినాడ, ఆగస్ట్ 25: ఈనెల 27వ తేదీన కాకినాడలోని స్థానిక బాలాజీ చెరువు సెంటర్లో ఉన్న టీటీడీ కల్యాణ మండపంలో సాయంత్రం 6 గంటలకు సుషుమ్న క్రియా యోగ దీక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు దివ్య బాబాజీ సుషుమ్న క్రియా యోగ ఫౌండేషన్, సుషుమ్న క్రియా యోగ ఫౌండేషన్ అంతర్జాతీయ ఆధ్యాత్మిక సేవా సంస్థ ఆధ్వర్యంలో జరుగుతుందని మేనేజింగ్ ట్రస్టీ ఎస్ ప్రశాంతి, కార్యదర్శి ఎస్ శిరీష దేవి, డాక్టర్ జే శృతి కీర్తి, కే పద్మలు శుక్రవారం స్థానికంగా హెూటల్ జయా రెసిడెన్సీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సుషుమ్న క్రియా యోగ దీక్ష కార్యక్రమానికి ప్రపంచ ప్రఖ్యాత గురువులు ఆత్మానందమయి అమ్మ హాజరై సంపూర్ణ ఆరోగ్య సాధనపై స్వయంగా అనుగ్రహిస్తారన్నారు. ఈ దీక్ష ఈ క్రియా యోగ సాధన వల్ల ఒత్తిడి తట్టుకునే శక్తి, మానసిక ప్రశాంతత, ఆరోగ్య జీవన విధానం, ఉత్సాహం, సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందన్నారు. మూడు దశాబ్దాల పాటు సాధన ఆత్మానందమయి అమ్మ చేశారు. ఎన్నో అద్భుతమైన ఫలితాలు ఈ దీక్షలో కలుగుతాయని తెలిపారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలకు శ్రావణమాసం ఎంతో శ్రేష్టమని అందుకే యోగ ధ్యానమును ఏర్పాటు చేసినట్లు వారు చెప్పారు. ఈ క్రియా యోగ దీక్షా కార్యక్రమానికి నగర ప్రజలతో పాటు అందరూ హాజరు కావాలని ప్రశాంతి, శిరీష దేవి, శృతి కీర్తి, పద్మలు కోరారు. 108 యోగ జ్ఞాన ప్రక్రియలో క్రియా యోగ జ్ఞాన ప్రక్రియ చాలా ప్రత్యేకమైనదని, చాలా తేలికగా సాధన చేసుకున్న అవకాశం ఈ యోగా ధ్యానంలో ఉందన్నారు. 49 తొమ్మిది రోజులు పాటు 49 నిమిషాలు యోగాని నిర్వహిస్తే అనేక ఆరోగ్య, మానసిక ఫలితాలు ఉంటాయని ప్రశాంతి, శిరీష శృతికీర్తి, పద్మలు చెప్పారు. ఈ దీక్ష యోగ ధ్యానం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. ఇంకా ఈ సమావేశంలో జెఎస్ఎన్ మూర్తి, ఎ రామచంద్ర, పి సంజయ్, డి రజనీకాంత్, ఎం బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు

# రోగులకు మెరుగైన సేవలు అందించాలి



యానాం విజయ భాను : కేంద్రపాలిత ప్రాంతమైన యానాం లోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు మెరుగైన సేవలు అందించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు సత్తిబాబు డిమాండ్ చేశారు గురువారం సాయంత్రం యానం ప్రభుత్వ ఆసుపత్రిలో వివిధ వార్డుల్లో చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించి వైద్యులు అందిస్తున్న సేవలను అడిగి తెలుసుకున్నారు ఆసుపత్రిలో అంతంత మాత్రమే వైద్యశాల అందుతున్నాయని ఆయన దృష్టికి తీసుకువచ్చారు ఈ విషయంపై ప్రభుత్వ ఆసుపత్రి డిడిని వైద్యుల దృష్టికి తీసుకెళ్లి వైద్యం కొరకు కృషి చేస్తానన్నారు ఈ విషయంపై పుదుచ్చేరి ఎంపీ వి వైద్య లింగం మాజీ సీఎం మీ నారాయణస్వామి వైద్య అధికారులు దృష్టి తీసుకెళ్లి చర్యలు చేపడతామన్నారు ఈ కార్యక్రమంలో మల్లాడి వీరస్వామి చౌదరి తదితరులు పాల్గొన్నారు



# మా బంధం పురాతనమైనది.. బలమైనది : మోడీ

పర్యటించలేదు. ఇందిరాగాంధీ తర్వాత ఇప్పుడు ప్రధాని మోడీనే పర్యటించడం గమనార్హం. అయితే గ్రీస్‌లో భారత ప్రధాని ఇన్నేళ్ల తర్వాత పర్యటించినా మా బంధాలు పటిష్టంగానే ఉన్నాయి. ఈ బంధాలను వ్యూహాత్మక స్థాయికి తీసుకెళ్లాలని అనుకుంటున్నట్లు గ్రీస్ ప్రధాని కిరియాకోస్, మోడీ ఇద్దరూ ఈ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా రక్షణ - భద్రత, మౌలిక సదుపాయాలు, వ్యవసాయం, విద్య, కొత్త సాంకేతికత, నైపుణ్యాభివృద్ధి రంగాల్లో ఇరు దేశాల భాగస్వామ్యాన్ని బలోపేతం చేసుకునేందుకు నిర్ణయించుకున్నట్లు మోడీ తెలిపారు. కాగా, ప్రధాని మోడీ గ్రీస్ పర్యటనలో భాగంగా ఏథెన్స్‌లోని సైనికుడి సమాధి వద్ద ప్రధాని నివాళులర్పించారు. అనంతరం ఆయన ప్రధానిగా గౌరవ వందనం స్వీకరించారు. ఇక గ్రీస్ ప్రధాని కిరియాకోస్ 2019లో న్యూఢిల్లీని సందర్శించారు.

## అంతర్జాతీయ కోర్సులు ప్రవేశపెడతాం

అభివృద్ధి విషయంలో కలిసి పనిచేస్తున్నాం. మాతృ భాషలకు కేంద్రం అత్యంత ప్రాధాన్యత ఇస్తుంది. ఏపీలో ద్విభాషా పాఠ్యపుస్తకాలు తీసుకురావడం అభినందనీయం. అల్లూరి సీతారామరాజు నడిచిన పవిత్ర నేల ఇది. ఏపీ ప్రభుత్వం ఇంగ్లీష్‌కు ప్రాధాన్యత ఇస్తుంది. గిరిజన వర్సిటీతో పేద విద్యార్థులకు మంచి భవిష్యత్తు. ఏపీలో అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉంది. ఇక్కడ అంతర్జాతీయ కోర్సులు ప్రవేశపెడతాం.

# అనుమతులు లేని మరమ్మతులు చేపట్టడమే కారణం

దిల్లీ: దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఒడిశా రైలు దుర్ఘటనకు అనుమతులు లేని మరమ్మతులు చేపట్టడమే కారణమని కేంద్ర దర్యాప్తు సంస్థ సీబీఐ వెల్లడించింది. సీనియర్ సెక్షన్ ఇంజినీర్ (సిగ్నల్ ఇన్‌ఛార్జి) అరుణ్ కుమార్ మహంత.. ఉన్నతాధికారుల నుంచి సరైన అనుమతులు తీసుకోకుండా క్షేత్ర స్థాయిలో మరమ్మతులు చేయించారని తెలిపింది. ఈ మేరకు ప్రత్యేక న్యాయస్థానానికి సీబీఐ వివరించింది. రైలు దుర్ఘటనకు సంబంధించి సీబీఐ అరెస్టు చేసిన ముగ్గురిలో ఒకరైన అరుణ్ కుమార్ మహంత తనకు బెయిల్ మంజూరు చేయాలంటూ భువనేశ్వర్‌లోని సీబీఐ కోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌పై ఇవాళ విచారణ జరిగింది. దీనిని సీబీఐ తీవ్రంగా వ్యతిరేకించింది. బహానగా బజార్ స్టేషన్ సమీపంలో ప్రమాదం జరిగిన 94వ క్రాసింగ్ లెవెల్ గేట్ వద్ద మరమ్మతు పనులు మహంత సమక్షంలోనే జరిగాయని కోర్టుకు వివరించింది. దీనికోసం ఆయన సీనియర్ డివిజనల్ ఇంజినీర్ (సిగ్నల్ అండ్ టెలికం) నుంచి అనుమతులు గానీ, సర్క్యూట్ చిత్రంగానీ తీసుకోలేదని తెలిపింది. గేట్ నెంబరు 79 వద్ద మరమ్మతులకు ఉపయోగించిన సర్క్యూట్ చిత్రం ఆధారంగానే ఇక్కడ మరమ్మతులు చేసినట్లు తమ దర్యాప్తులో తేలిందని వివరించింది. పనులు జరుగుతున్నప్పుడు మహంత అక్కడే ఉన్నారని, ఆయన ఆధ్వర్యంలోనే మరమ్మతులు చేపట్టారని, అందువల్ల ఆయనకు బెయిల్ మంజూరు చేయొద్దని కోరారు. మహంత తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. ప్రమాదానికి కారణంగా భావిస్తున్న లెవెల్ క్రాసింగ్ గేట్ గత కొంత కాలంగా సరిగా పని చేయడం లేదని, ఆ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినా సరైన చర్యలు తీసుకోలేదని కోర్టుకు తెలిపారు. పర్యవేక్షణ పనిని ఇతర వ్యక్తులకు అప్పగించారని, అందువల్ల ప్రమాదానికి మహంత బాధ్యుడు కాదని అన్నారు. వాదనలు విన్న న్యాయస్థానం మహంతకు బెయిల్ నిరాకరించింది. సిగ్నల్, ఇంటర్‌లాకింగ్ ఇన్‌స్టాలేషన్లను పరీక్షించడం, సరిదిద్దడం, మార్పులు చేయడం పిటిషనర్ (మహంత) విధుల్లో భాగమని పేర్కొంది. ఉన్నతాధికారులు ఆమోదించిన సూచనలకు అనుగుణంగా అతడు బాధ్యతలు నిర్వర్తించాల్సి ఉండేదని అభిప్రాయపడింది. అందులో విఫలమైనందువల్లే.. 296 మందికి పైగా ప్రయాణికులు ప్రాణాలు కోల్పోవాల్సి వచ్చిందని తెలిపింది. ప్రస్తుతం అందుబాటులో ఉన్న వివరాల ప్రకారం..ఈ ప్రమాదానికి మహంతానే ప్రధాన కారకుడని కోర్టు భావిస్తోందని పేర్కొంది.

జూన్ 2న ఒడిశాలోని బాలేశ్వర్ సమీపంలో బహానగా బజార్ స్టేషన్ వద్ద జరిగిన ఘోర రైలు ప్రమాదంలో 296 మంది ప్రాణాలు కోల్పోగా.. వెయ్యి మందికిపైగా క్షతగాత్రులైన సంగతి తెలిసిందే. షాలీమార్-చెన్నై కోరమాండల్ సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు మెయిన్‌లైన్‌లోకి వెళ్లడానికి సిబ్బంది గ్రీన్‌సిగ్నల్ ఇచ్చి, వెనక్కి తీసుకున్నారు. దీంతో ఆ రైలు లూప్‌లైన్లోకి వెళ్లి అప్పటికే అక్కడ ఆగి ఉన్న గూడ్సురైలును ఢీకొట్టింది. ఆ తీవ్రతకు కోరమాండల్‌లోని కొన్ని బోగీలు ఎగిరి, పక్కనున్న ట్రాకుపై పడ్డాయి. అదే సమయంలో ఆ మార్గంలో దూసుకువస్తున్న బెంగళూరు-హావ్‌డా సూపర్‌ఫాస్ట్ రైలు వాటిని ఢీకొట్టి పట్టాలు తప్పింది. ఇదంతా క్షణాల్లో జరిగిపోవడంతో పెను విషాదం చోటుచేసుకుంది. కేంద్రం సిఫారసు మేరకు రంగంలోకి దిగిన సీబీఐ ముగ్గురిని అరెస్టు చేసింది. అరెస్టయిన వారిలో సెక్షన్ ఇంజినీర్ (సిగ్నల్) అరుణ్ కుమార్ మహంత, సెక్షన్ ఇంజినీర్ మొహమ్మద్ ఆమిర్ ఖాన్, టెక్నిషియన్ పప్పు కుమార్‌లు ఉన్నారు.

# సీఎం జగన్ ఇసుక దోపిడీ రూ.40వేల కోట్లు

అమరావతి: వైకాపా నేతలు ఎక్కడ చూసినా ఇసుక దోపిడీ చేస్తున్నారని.. సీఎం జగన్ ఏకంగా రూ.40వేల కోట్ల ఇసుక దోపిడీకి పాల్పడినట్లు తెదేపా అధినేత చంద్రబాబు ఆరోపించారు. మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. "ఇసుక తోడేసి విధ్వంసం చేస్తున్నారు. 2022 నుంచి పూర్తిగా వైకాపా నేతలకే ఇసుక దందా అప్పగించారు. ఇసుకలో వాటాల కోసం విచ్చలవిడిగా వ్యవహరించారు. నిబంధనలు ఉల్లంఘించారు.. వ్యవస్థలను నాశనం చేశారు. ఇసుక రీచ్‌లలో ఒక మీటర్ కంటే ఎక్కువ లోతు తవ్వకూడదు. నీరు ఉన్న చోట ఇసుకను తవ్వకూడదనే నిబంధన ఉంది. కృష్ణా నదిలోనూ రోడ్లు వేసి ఇసుకను తవ్వేశారు. అన్ని నిబంధనలు ఉల్లంఘించి కోట్ల టన్నుల ఇసుక దోపిడీ చేశారు" అని చంద్రబాబు విమర్శించారు.

"ఇసుక అక్రమ తవ్వకాలు నిలిపివేయాలని ఎన్‌జీటీ తీర్పు ఇచ్చింది. ఎన్జీటీ ఆదేశాలపై సుప్రీంకోర్టుకు వెళ్లారు. రాష్ట్ర ప్రభుత్వం తీరుపై ఎన్జీటీ ఆగ్రహం వ్యక్తం చేసింది. అనధికారికంగా 500కుపైగా ఇసుక రీచ్‌లలో దోపిడీ చేశారు. ఇసుకను నల్లబజారులో అధిక రేటుకు అమ్ముకుంటున్నారు. ఇసుక మాఫియాకు, మోసాలకు ఎందరో బలయ్యారు. పశ్చిమ గోదావరి జిల్లాలో ప్రేమరాజ్ అనే వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. రాజమండ్రిలో ఎస్సీ యువకుడికి శిరోముండనం చేశారు.

ఇసుక మాఫియాపై ప్రశ్నించే వారిని పలురకాలుగా వేదించారు. ఎన్జీటీకి వెళ్లిన వారి ఆస్తులపై దాడులు, తప్పుడు కేసులు పెట్టారు" అని చంద్రబాబు ధ్వజమెత్తారు.

# ఏయూతో యూకే యూనివర్సిటీ ఎంఓయూ




ఆంధ్రవిశ్వవిద్యాలయం **(విజయభాను న్యూస్) :** ఆంధ్రవిశ్వవిద్యాలయంతో యూకేకు చెందిన యూనివర్సిటీ ఆఫ్ ద హైలాండ్స్ అండ్ ఐస్‌లాండ్స్ విద్యా అవగాహన ఒప్పందం చేసుకుంది. ఈ మేరకు ఏయూ వీసీ ఆచార్య పీవీజీడీ ప్రసాదరెడ్డి సమక్షంలో ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, సౌత్ ఇండియా బ్రిటీష్ కౌన్సిల్ డైరెక్టర్ జనక పుష్పనాథన్, యూకే ఇంటర్నేషనల్ హయ్యర్ ఎడ్యుకేషన్ కమిషన్ కమీషనర్ సనమ్ అరోరా ఈ ఎంఓయూపై సంతకాలు చేసారు. అవగాహన ఒప్పందంలో భాగంగా రెండు యూనవర్సిటీలు విద్యా, ఉద్యోగ అంశాల్లో పరస్పరం సహకారం అందించుకోనున్నాయి. ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి మాట్లాడుతూ ఈ ఎంఓయూలో భాగంగా ఎంబీఏ, ఎమ్మెస్సీ అప్లైయిడ్ డేటా ప్రోసస్ కోర్సులను రెండు యూనివర్సిటీలు సంయుక్త సహకారంతో నిర్వహించనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ఏ విద్యార్థి అయినా ఏయూ సహకారంతో ఈ అవకాశాన్ని వినియోగించుకోవచ్చన్నారు.

యూకే ఎడ్యుకేషన్ పాలసీలో భాగంగా ఈ ఎంఓయూ ద్వారా విద్యార్థులకు ఉన్నత విద్యా అవకాశాలను కల్పించనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆకాంక్షకు, సూచనలకు అనుగుణంగా ఏయూ విద్యార్థులకు ప్రపంచ టాప్ యూనివర్సిటీల్లో ఉన్నత విద్యను అందించేందుకు కృషిచేస్తున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఏయూ రెక్టార్ ఆచార్య కె.సమత, బేమ్ గ్లోబల్ సొసైటి సీఈఓ నవిందర్ కెప్లీష్, ఏయూ ఇంటర్నేషనల్ అఫైర్స్ అసోసియేట్ డీన్ డాక్టర్ శ్రీనివాసరావు, ఏయూ మీడియా రిలేషన్స్ డైరెక్టర్ ఆచార్య చల్లా రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఆధునీకరించిన ప్లేస్‌మెంట్ సెల్ ప్రారంభం




ఆంధ్రవిశ్వవిద్యాలయం **(విజయభాను న్యూస్)** : ఆంధ్రవిశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ కళాశాలలో ఆధునీకరించిన ప్లేస్‌మెంట్ సెల్ ను వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి శుక్రవారం విద్యార్థులతో కలిసి ప్రారంభించారు. 1983-87 ఇంజినీరింగ్ కళాశాల పూర్వవిద్యార్థుల ఆర్థిక సహకారంతో ఈ ప్లేస్‌మెంట్ సెల్‌ను ఆధునీకరించారు. ఈ సందర్భంగా వీసీ ఆచార్య ప్రసారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు ఉద్యోగల కల్పనలో ప్లేస్‌మెంట్ సెల్ మరింత క్రియాశీలకంగా వ్యవహారించాలన్నారు. ఈ సందర్భంగా ప్లేస్‌మెంట్ సెల్ డైరెక్టర్ జీవీఆర్ మూర్తితో పాటు ప్లేస్‌మెంట్ సెల్ కో-ఆర్డినేటర్లుకు పలు సూచనలు చేశారు. ప్లేస్‌మెంట్ సెల్ ఆధునీకరణకు సహకరించిన పూర్వవిద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏయూ రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య శిశిభూషణ్‌రావు, ప్లేస్‌మెంట్ సెల్ డైరెక్టర్ జీవీఆర్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# నారా లోకేష్ పాదయాత్ర కు సంఘీభావం




భీమునిపట్నం : విజయభాను న్యూస్ : టి డి పి జాతీయ కార్యదర్శి మాజీ ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ చేస్తున్న పాదయాత్ర కు భీమిలి నియోజకవర్గం జివిఎంసి 1 వ వార్డు యువత అధ్యక్షుడు గరే సదానంద సంఘీభావం తెలిపినట్లు చెప్పారు. ఈ సందర్భంగా సదానంద మాట్లాడుతూ రాష్ట్రమంతా 4000 వేల కిలోమీటర్లు యువ గళం పేరిట నిర్వహిస్తున్న పాదయాత్రలో భాగంగా గన్నవరం నియోజవర్గం మల్లవల్లి గ్రామంలో లోకేష్ నిర్వహిస్తున్న పాదయాత్రలో భాగంగా ఆయనను, యువ నాయకులను కలిసి సంఘీభావం తెలియ చేసినట్లు చెప్పారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ విజయానికి యువత పూర్తి బాధ్యత వహించాలని అన్నారనీ చెప్పారు.

# సాయినాధుని దర్శించుకున్న గంటా, ఎమ్మెల్సీ చిరంజీవి , పీలా



కసింకోట, విజయబాను న్యూస్: మండలంలో పల్లపు సోమవరం గ్రామంలో శ్రీ శిరిడి సాయినాథ్ ఆలయ 10వ వార్షికోత్సవం సందర్భంగా మాజీ మంత్రి,ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు,ఎమ్మెల్సీ చిరంజీవి, మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ సాయినాథ్ ను దర్శించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.రాష్ట్ర తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి గొంతిని శ్రీనివాసరావు అతిథులను ఘనంగా సత్కరించి మెమోంట్ అందచేసారు. వేకువజామున నుంచి ఆలయానికి భక్తులు చేరుకుని స్వామీ వారిని దర్శించుకున్నారు.10వేల మంది అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొన్నారు.

శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం సాయిబాబా ఆలయం మందిరం ముందు ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రముఖులు వివిధ పరిశ్రమల పారిశ్రామిక వేత్తలు స్వామివారి దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. గ్రామంలో ఒక పండుగ వాతావరణంగా తలపించింది.కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఉగ్గిన రమణ మూర్తి,సిదిరెడ్డి శ్రీను,వేగి గోపికృష్ణ,పెంటకోట రాము,నైనం శెట్టి రమణ తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీదేవి (సింహవల్లీ తాయార్) అమ్మవారి ఆలయము లో ఘనంగా శ్రావణ మాస పూజల



సింహాచలం: శ్రీ వరాహలక్ష్మీ నృసింహస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో శ్రావణ శుక్రవారం పూజాది ఉత్సవాలను అత్యంత ఘనంగా నిర్వహించారు సింహాద్రి నాధుడు ఇష్టసఖి ఐన లక్ష్మీ దేవి ఆలయం వద్ద ( సింహ వల్లీ తాయారు అమ్మవారు ఆలయము) లో శుక్రవారం సహస్రనామార్చన

# గంజాయి నిందితుడికి రిమాండ్

గాజువాక( విజయభాను న్యూస్) : గంజాయితో పట్టుబడిన ఎం మహేశ్వరావు ను దువ్వాడ పోలీసులు గురువారం అరెస్టు చేశారు. దువ్వాడ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...దువ్వాడ పోలిస్టేషన్ పరిధి అగనంపూడి దరి బొర్ర మాంబ గుడి వద్ద నివాసం ఉంటున్న ఎం. మహేశ్వర రావు (45) గంజాయి విక్రయిస్తున్నాడన్న సమాచారంతో బుధవారం రాత్రి దాడి చేసి దువ్వాడ సమీప మంగళ పాలెం వద్ద అదుపులోకి తీసుకున్నారు. నిందితుడి వద్దఉన్న రెండు కిలోల గంజాయి సరకు స్వాధీనం చేసుకున్నారు.

నిందితుడు గంజాయిని అక్రమంగా రవాణా చేయడంతో పాటు అగనంపూడి, ఉక్కునగరం పరిసరాల్లో జూద శిబిరాలు నిర్వహిస్తుంటాడని పోలీసులు తెలిపారు. మహేశ్వరరావుని గురువారం కోర్టులో హాజరుపరచగా, న్యాయమూర్తి రిమాండ్ విధించినట్లు పోలీసులు పేర్కొన్నారు.

# అష్టలక్ష్మి ఆయలంలో శ్రావణమాస పూజలు



మధురవాడ (విజయభాను న్యూస్) : మహా విశాఖ 6 వ వార్డు పరిధి కొమ్మాది అన్నంరాజు నగర్లో వేంచేసి ఉన్న శ్రీ అప్పలక్ష్మీ ఆలయంలో శ్రావణ మాసం రెండవ శుక్రవారం శ్రీవరలక్ష్మి వ్రతం సందర్భముగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీధర్ స్వామిజీ ఆధ్వర్యంలో సుప్రభాతసేవ అనంతరం శ్రీలక్ష్మీనారాయణులకు వజ్రకరచం ధారణలు చేసి శ్రీ అష్టలక్ష్మీ హెూమం నిర్వహించి భక్తులకు అమ్మవార్ల దర్శన భాగ్యం కల్పించారు. తిరిగి సాయంత్రం 5 గంటల నుండీ ప్రత్యేక ప్రవేశ మార్గం ద్వారా భక్తులు అమ్మవారును దర్శించుకుని తీర్ధ ప్రసాదాలు అందుకున్నారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు సత్యనారాయణమూర్తి, రమాదేవి దంపతులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గోన్నారు.

# అనంతగిరిలో రైతులకు రాజ్మా విత్తనాలు పంపిణీ



అనంతగిరి విజయభాను. న్యూస్ : అనంతగిరిలోని గిరిజన రైతులకు రాజ్ మా విత్తనాలను ఎంపీపీ శెట్టి నీలవేణి శుక్రవారం పంపిణీ చేశారు. స్థానిక సచివాలయం వద్ద సర్పంచ్ సోమెల రూతు, జడ్పిటిసి సభ్యులు దీసరి గంగరాజులి లతో కలిసి గిరి రైతులకు 90 శాతం సబ్సిడీపై రాజ్మా విత్తనాలను అందజేశారు .విత్తనాలను 250 రూపాయలకు మాత్రమే అందజేశారు .రైతులు వీటిని సద్వినియోగం చేసుకొని అధిక దిగుబడి సాధించే విధంగా వ్యవసాయం చేసుకోవాలని ఆమె సూచించారు.

ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ అసిస్టెంట్ దీప్తి సచివాలయ సిబ్బంది గ్రామ వాలంటీర్లు మాణిక్యం, సునీత, బాకాసునిత స్థానిక నాయకులు సోమల నాగులు తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రైడే డ్రైడే పాటించాలి’




గాజువాక( విజయభాను న్యూస్) : ఫ్రైడే డ్రైడే పాటించాలని జోన్-6 కమిషనర్ పొందూరు సింహాచలం అన్నారు. ఈ మేరకు జీవీఎంసీ 76వ వార్డు హెచ్బీ కాలనీలో శుక్రవారం దోమల నిర్మూలనపై అవగాహనా ర్యాలీ నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో ర్యాలీగా వెళ్ళి దోమల వల్ల కలిగే నష్టాలను వివరించారు. ఇంటి ముందు నీరు నిల్వలు లేకుండా చూడాలని కోరారు. ఆయన వెంట వార్డు శానిటేషన్ అధికారులు, మలేరియా సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

పార్టీలో చేరిన మల్లాడి సత్తిబాబును కాకినాడ కాంగ్రెస్ కేంద్ర మాజీ మంత్రి పల్లంరాజు ఘనంగా సత్కరించారు.



యానం : కాకినాడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు ఇటీవల యానం(పుదుచ్చేరి) ఎంపీ మరియు పిసిసి, అధ్యక్షుడు వైద్య లింగం, మాజీ మంత్రి నారాయణస్వామి, మాజీ పిసిసి అధ్యక్షుడు ఎం వి ఎస్ వైద్యనాథన్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకుని, పార్టీలో చేరిన మల్లాడి సత్తిబాబును కాకినాడ కాంగ్రెస్ కేంద్ర మాజీ మంత్రి పల్లంరాజు ఘనంగా సత్కరించారు.

ఈ నేపథ్యంలోనే కాకినాడలో మైనార్టీ సెల్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో కాంగ్రెస్ పిసిసి అధ్యక్షుడు గిడుగురుద్దరాజు, మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని క్యాడర్ను సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కేంద్రమంత్రి పల్లంరాజు, కాకినాడ సిటీ అధ్యక్షుడు దాట్ల గాంధీరాజ్, ఆంధ్రప్రదేశ్ మైనార్టీ సెల్ మహిళా అధ్యక్షురాలు పద్మజ, యానం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అర్ధాన్ని దినేష్, కాకినాడ మరియు పరిసర ప్రాంతాల చెందిన నియోజవర్గ కాంగ్రెస్ పెద్దలు, సిహెచ్ మణికుమార్, తుళ్లూరు రాజు, మల్లాడి బీర స్వామి, దున్నచక్రవర్తి తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.



శ్రావణ శుక్రవారం శుభ సందర్భంగా పూర్ణామార్కెట్ దగ్గరలో ఉన్న శ్రీ శ్రీ శ్రీ దుర్గాలమ్మ తల్లి దేవాలయం లో హానిమాన్ హెూమియో హాల్ మరియు ధవళ మెడికల్స్ వారి సౌజన్యంతో మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమములో పాల్గొన్న డాక్టర్ ధవళ గాయత్రి సత్యనారాయణ మూర్తి వారి ధర్మపత్ని డాక్టర్ స్మృతి మరియు కౌశిక్ బాబు & జీవన్ బాబు ఆధ్వర్యంలో 35 వ వార్డు కార్పోరేటర్ విల్లూరి భాస్కరరావు , దేవాలయం ఛైర్మన్ నాయని మల్లిబాబు మరియు ధర్మకర్తలు బత్తి మంగరాజు , చిన్ని చిన్ని , కండిపిల్లి వరలక్ష్మి దంపతులు , వెంకటలక్ష్మి దంపతులు , రూపవతి, దేవాలయం అధికారులు / ఉద్యోగుల సమక్షంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమము జరిగినదని , అమ్మవారి ఆశీస్సులు తో పాటు భక్తుల విశ్వాసం , మరియు పైన తెలిపిన పెద్దలందరి అదరాభిమానాశీస్సులు సదా సర్వదా లభించాలని కోరుకుంటూ ఆశిస్తూ అభినందిస్తూ మనఃపూర్వక శుభాభివందనములతో ధవళ లక్ష్మి నారాయణ కుటుంబ సభ్యులు.

# జర్నలిస్టు సంఘాలు పెద్దల సమక్షంలో ఇరువురు మధ్య తగవు రాజీ



పరవాడ **(విజయభాను న్యూస్)** : పరవాడ మండలం పెదముషిడివాడ సర్పంచ్ కుమారుడు పల్లా కబడ్డీ అప్పారావు మరియు విశాలాంధ్ర విలేఖరి పల్లి వెంకట రమణ అలియాస్ శ్రీను మధ్య జరిగిన తగవు శుక్రవారం జర్నలిస్ట్ యూనియన్ మరియు వైఎస్ఆర్సీపీ మండల పెద్దల సమక్షంలో రాజీ చేయడం జరిగినది.

# విజయభాను సంపాదకీయం

## చారిత్రాత్మకం

చంద్రయాన్-3 విజయం చారిత్రాత్మకం. చంద్రుని దక్షిణ ధ్రువంపై విక్రమ్ ల్యాండర్ సురక్షితంగా కాలుమోపడం ద్వారా అంతరిక్ష రంగంలో భారత కీర్తి పతాకను సమున్నతంగా ఎగరవేసింది. అకుంఠిత దీక్షతో ఈ విజయాన్ని చేకూర్చిన ఇస్రో శాస్త్రవేత్తలకు జేజేలు! విక్రమ్ ల్యాండర్ సేఫ్‌గా ల్యాండ్ కావడంతో పాటు ప్రజ్ఞాన్ రోవర్ దాని నుండి బయటకు వచ్చి చంద్రుని ఉపరితలంపై అన్వేషణ ప్రారంభించడం, ఫోటోలను కూడా పంపుతుండటంతో ఈ ప్రయోగం నూటికి నూరుపాళ్లు విజయవంతమైనట్టే! ఎన్నో ఏళ్లుగా ఎదురు చూసిన ఈ విజయం ఎట్టకేలకు లభించడంతో దేశమంతటా ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. శాస్త్ర, సాంకేతిక రంగాలను, పరిశోధనలను నిరుత్సాహపరుస్తూ, సమాజాన్ని తప్పుదోవ పట్టించే యత్నాలు జరుగుతున్న సమయంలో ఈ విజయం ఎంతో ప్రాధాన్యత సంతరించుకుంది. నాలుగేళ్ల కిందట చంద్రయాన్-2 చివరిక్షణాల్లో విఫలమైంది. ఆ వైఫల్యం నుంచి పాఠాలు తీసుకుని ఇస్రో ఈ అద్భుతం సాధించింది. తద్వారా ప్రపంచ దృష్టిని విశేషంగా ఆకర్షించింది. 40 ఏళ్ల విరామం తరువాత రష్యా ఇటీవల చంద్రుడి దక్షిణ ధ్రువంపైకి పంపిన స్పేస్‌క్రాఫ్ట్ ల్యాండింగ్ సమయంలో కుప్పకూలింది. దీంతో చంద్రయాన్-3 సాఫ్ట్ ల్యాండింగ్‌పై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. మొత్తం మీద విక్రమ్ ల్యాండర్ నిర్దేశించిన సమయానికి, నిర్దిష్ట ప్రదేశంలో సురక్షితంగా దిగేలా చేయడంలో ఇస్రో తిరుగులేని విజయం సాధించింది. 1960వ దశకంలో సైకిల్‌పైనా, ఎడ్లబండిపైనా రాకెట్లను తరలించే దశ నుండి చంద్రుడిపై సగర్వంగా కాలుపెట్టిన ప్రస్తుత ఘనత వెనక ఈ సంస్థ వ్యవస్థాపకుడైన విక్రమ్ సారాభాయి దూరదృష్టి, 60 ఏళ్ల శాస్త్రవేత్తల నిర్విరామ కృషి దాగి ఉంది. చంద్రయాన్ సూపర్ సక్సెస్ అవడంతో ఇస్రో ఇప్పుడు ఆదిత్య ఎల్1, మంగళ్‌యాన్-2, గగన్‌యాన్, శుక్రయాన్ వంటివాటిపై దృష్టి సారించింది.

అంతరిక్ష ప్రయోగాల సాఫల్యత అనేక అంశాలపై ఆధారపడి ఉంటుంది. వాటిలో అంతర్జాతీయ సంబంధాలు, పరిణామాలు కూడా అత్యంత కీలకపాత్ర పోషిస్తాయి. మన దేశం అంతరిక్షంవైపు తొలి అడుగులు వేసిన సమయంలో అప్పటి సోవియట్ యూనియన్ అందించిన సహకారం వెలకట్టలేనిది. ప్రచ్ఛన్న యుద్ధ వాతావరణం నెలకొన్న ఆ రోజుల్లో అమెరికా, సోవియట్‌ల మధ్య పోటాపోటీ నెలకొని ఉండేది. సాంకేతిక పరిజ్ఞానం మనకు అందకుండా అమెరికా మనపై ఆంక్షలు విధిస్తే, సోవియట్ యూనియన్ మనకు టెక్నాలజీ అందించడమే కాక, వాటిని తిరిగి తయారుచేసుకునేందుకు అనుమతించింది. ఆ విధంగా మొదట ఎస్‌ఎల్‌వి, ఆ తరువాత ఎఎస్‌ఎల్‌వి, పిఎస్‌ఎల్‌వి, జిఎస్‌ఎల్‌విని దేశీయంగా రూపొందించుకునే సామర్థ్యాన్ని ఇస్రో సంపాదించుకుని నేడు ఈ స్థితికి వచ్చింది. సోవియట్ యూనియన్ పతనం తరువాత మన దేశం అమెరికా వైపు క్రమైణా మొగ్గు చూపుతున్నది. మరోవైపు చైనా స్వతంత్రంగా అంతరిక్ష రంగంలో ప్రబల శక్తిగా ఎదుగుతూ అమెరికాకు దీటుగా నిలిచింది. అంతరిక్ష పరిశోధనపై పెద్ద ఎత్తున నిధులను వెచ్చిస్తూ అమెరికా ఐఎస్‌ఎస్‌తో సమంగా టియంగాంగ్ పేరిట సొంత అంతరిక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేస్తోంది. 2021లో రష్యా, చైనా కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం అంతరిక్షంలో చేసే ప్రయోగాలతో పాటు, చంద్రుని ఉపరితలంపై స్థావరాన్ని ఏర్పాటు చేసే అంశంలోనూ ఈ రెండు దేశాలు భాగస్వాములుగా వ్యవహరిస్తాయి. లూనా-25 ల్యాండర్ విఫలమైనప్పటికీ రష్యా ఇప్పటికీ రోదసీ సాంకేతిక పరిజ్ఞాన రంగంలో బలమైన శక్తిగా ఉంది.

ఈ పరిస్థితుల్లో భారత్ అంతరిక్ష పరిశోధనలకు ఇతోధికంగా నిధులు వెచ్చించడానికి బదులు, ఈ రంగంలో స్వావలంబనకు విఘాతం కలిగించేలా ప్రైవేటీకరణను ప్రోత్సహించడం దారుణం. చైనాతో భారత్‌కు అంతంతమాత్రంగా ఉన్న సంబంధాల ప్రభావం రష్యాపై కూడా పడుతోంది. రక్షణ, అంతరిక్ష రంగాల్లో రష్యాతో మన సంబంధాలు బలహీన పడుతున్నాయన్న సంకేతాలు వస్తున్నాయి.

ఇది మన దేశ దీర్ఘకాల ప్రయోజనాలపై తీవ్రమైన ప్రభావం చూపుతుంది. అంతరిక్ష రంగంలో పూర్తి స్వావలంబన సాధించాలంటే దేశీయంగా అంతరిక్ష సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేయడమే మార్గం. చంద్రయాన్-3 చరిత్రాత్మక విజయం ఇస్తున్న సందేశమూ ఇదే !

# చేనేతల చలో గాజువాక సభను జయప్రదం చేయాలి



అచ్యుతాపురం (విజయభాను న్యూస్) : చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వాలు దృష్టికి తీసుకెళ్లేందుకు ఈనెల 27న చేపట్టిన చేనేతల చలో గాజువాక సభను జయప్రదం చేయాలని చేనేత కార్మిక సంఘాల ఉపాధ్యక్షులు , ఆలిండియా వీవర్స్ ఫెడరేషన్ నాయకులు పిల్లలమర్రి నాగేశ్వరరావు , రాష్ట్ర చేనేత ప్రధాన కార్యదర్శి పప్పు రాజారావు కోరారు . శుక్రవారం మండల కేంద్రమైన అచ్యుతాపురంలో చేనేతల చలో గాజువాక సభ వాల్ పోస్టర్లను వారు ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు చేనేత కార్మికులను ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ భద్రావతి బేవర్స్ కో-ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు మాడెం నూక రత్నం సూరి అప్పారావు , చేనేత కార్మికులు తదితరులు పాల్గొన్నారు .

# ఎంపీపీ పైలా జన్మదిన సందర్భంగా 28న పరవాడలో ఉచిత వైద్య శిబిరం




పరవాడ:- ఈనెల 28వ తేదీన మాజీ ఎమ్మెల్యే పైల అప్పలనాయుడు ( నాయుడు బాబు ) తనయుడు పరవాడ ఎంపీపీ, వైసీపీ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ పైలా శ్రీనివాసరావు పుట్టినరోజు సందర్భంగా ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని పైలా యువసేన సభ్యులు తెలియజేశారు.. దీంట్లో భాగంగా బిపి షుగర్ కొలెస్ట్రాల్ ఈసీజీ చర్మం మరియు జుట్టు పరీక్షలు దంత పరీక్షలు కంటి పరీక్షలు నిర్వహిస్తామని పేర్కొన్నారు.. ఈ ఉచిత వైద్య శిబిరంలో చుట్టుపక్కల గ్రామస్తులు పాల్గొని ఉచిత వైద్య శిబిరాన్ని విజయవంతం చేయాలని పైలా యువసేన సభ్యులు కోరారు..

# రైల్వే క్వార్టర్స్ శివాలయంలో విగ్రహం లింగం పుణః ప్రతిష్ట

**- విగ్రహాలకు ఎనభై వేల రూపాయల విరాళం అందజేసిన కేఎన్ఆర్**



గాజువాక( విజయభాను న్యూస్) : 71వ వార్డు రైల్వే క్వార్టర్స్ శివాలయంలో సుబ్రమణ్యఫణిశర్మ ఆద్వర్యంలో శనివారం ఆదివారం ప్రత్యేక పూజలు హెూమాలు నిర్వహించి నూతన శివలింగం నందీశ్వరుడు గోపుర కళశం పుణః ప్రతిష్టని ఎంపీ జీవీఎల్ నరసింహారావు ,నియోజకవర్గ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు దంపతుల చేతుల మీదుగా జరుగుతుందని అన్నారు. నరసింగరావు విగ్రహాల నిమిత్తం ఎనభై వేల రూపాయలు విరాళం ఇచ్చారని తెలిపారు.

ఆలయాన్ని సందర్శించిన నరసింగరావుని కమిటీ ప్రతినిధులు సాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ అప్పారావు కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

## కవి సమయం

### యువత

కాలం విలువ తెలుసుకో  
కాలానికి అనుకూలంగా మసులుకో  
దురలవాట్లకు అవకండి మీరు బానిసలు  
తల్లిదండ్రులు పెట్టుకున్నారు మీ మీద ఆశలు  
అప్పులు చేసి మరి చదివిస్తున్నారు చదువులు  
వాళ్ళకి చెడ్డపేరు తేవద్దు మీరసలు  
కావాలి మీరు అవినీతిని అరికట్టే సింహాలు  
కావొద్దు మీరు ఉగ్రవాద పోషకులు  
కాలం విలువ తెలుసుకో  
కాలానికి అనుకూలంగా మసులుకో

... కవితా రచన  
వైదా ఈశ్వరరావు

## పంచాంగం

మాసం : శ్రావణం : తిథి : దశమి రా. 7.04  
మూల రా.తె. 3.53 వ.మ 12.26ల 1.58 వ.రా. 2.20ల 3.52

శనివారం  
26-08-2023

a **మేషం:** ఉపాధ్యాయులకు, రిప్రెజెంటేటివ్‌లకు సదవకాశాలు లభిస్తాయి. స్త్రీలకు తల, మెడ, నడుము, నరాలకు సంబంధించిన చికాకులు ఎదు ర్కొనక తప్పదు. వాతావరణంలో మార్పు వల్ల ఆరోగ్యం మందగిస్తుంది. వృత్తి వ్యాపారు లకు శ్రమాధిక్యత మినహా ఆశించినంత పురోభివృద్ధి ఉండదు.

b **వృషభం :** రాజకీయాల్లో వారి కార్యక్రమాలు వాయిదా పడుట వల్ల ఆందోళనకు గురవుతారు. మీ సరదాలు కోరికలు వాయిదావేసుకోవాల్సివస్తుంది భాగస్వామికుల మధ్య కొత్త విషయాలు చర్చకు వస్తాయి. ప్రముఖుల కలయిక వల్ల ఏమంత ప్రయోజనం ఉండదు. పెద్దల ఆరోగ్యం గురించి ఆందోళన కలిగిస్తుంది.

c **మిథునం :**వ్యాపారాల్లో గణనీయమైన పురోభవృద్ధి సాధిస్తారు. భార్యాభర్తల మధ్య అభిప్రాయ బేధాలు తలెత్తుతాయి. కలప, సిమెంట్, ఇసుక రంగాలలో వారికి లాభదాయకం. ఉద్యోగస్తులు కొత్త బాధ్యతలను సమర్థ వంతంగా నిర్వహిస్తారు. దీర్ఘకాలిక పెట్టుబడులు, కాంట్రాక్టులు అనుకూలిస్తాయి. స్త్రీలకు ఆహార, ఆరోగ్య విషయంలో జాగ్రత్త అవసరం.

d **కర్కాటకం :** స్థిరాస్తి కొనుగోలు వ్యవహారాలకు అనుకూలం. ఖర్చులు బాగా పెరిగే ఆస్కారం ఉంది. ధన వ్యయంలో ఏకాగ్రత అవసరం. ప్రముఖుల కలయిక సాధ్యము కాదు. ఉద్యోగస్తులు సమర్థవంతంగా పనిచేసి పై అధికారులను మెప్పి స్తారు. ఇసుక కాంట్రాక్టర్లకు అధికారుల నుంచి ప్రతికూలతలు ఎదుర్కొంటారు. మీ ఔన్నత్యాన్ని ఎదుటివారు గుర్తిస్తారు.

e **సింహం :** బ్యాంకు పనుల్లోను, వాహనం నడుపు తున్నప్పుడు ఏకాగ్రత వహించండి. ఒక వ్యవహారం నిమిత్తం ప్లీడర్లతో సంప్రదింపులు జరుపుతారు. ఒక శు భకార్యాన్ని ఘనంగా నిర్వహిస్తారు. స్త్రీల, ఆరోగ్యం క్రమంగా మెరుగు పడుతుంది. ఆదాయ వ్యయాలు సంతృప్తికరంగా ఉంటాయి. ఆత్మీయులను కలుసుకుని మీ బాధలు చెప్పుకోవాలనిపిస్తుంది.

f **కన్య :**కోర్టు వ్యవహారాలు పరిష్కరించబడుతాయి. రాబడికి మించిన ఖర్చులు, చెల్లింపుల వల్ల స్వల్ప ఆటుపోట్లు తప్పవు. క్రయ విక్రయాలు సంతృప్తికరంగా ఉంటాయి. వృత్తుల వారికి మంచి గుర్తింపు, శ్రమకు తగిన ఆదా యం లభిస్తుంది. స్త్రీలకు తమ మాటే నెగ్గా లన్న పంతం అధికంగా ఉంటుంది. బంధువులతో సత్సంబంధాలు నెలకొంటాయి.

g **తుల :** ఏజెంట్లు, బ్రోకర్లకు శ్రమాధిక్యత మిశ్రమ ప్రతిఫలంగా ఉంటుంది. మిమ్ములను చిన్నచూపు చూసిన వారే మీ ఔన్నత్యాన్ని గుర్తిస్తారు. తొందరపాటు నిర్ణయాల వల్ల నష్టపోయే ఆస్కారం ఉంది. నిరుద్యోగుల ఆలోచనలు ఉపాధి పథకాల దిశగా సాగుతాయి. స్త్రీలకు సంపాదన పట్ల ఆసక్తి, చుట్టుపక్కల వారి ప్రోత్సాహం లభిస్తుంది.


h **వృశ్చికం :** స్త్రీలకు ఏ విషయంలోను మనస్థిమితం అంతగా ఉండదు. కుటుంబీకుల మధ్య అనురాగవాత్సల్యాలు పెంపొందుతాయి. నిరుద్యోగులు భేష జాలకు పోకుండా వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడం ఉత్తమం. మీ సంతానం చదువుల కోసం ధనం బాగా వెచ్చిస్తారు. మీరు ఎవరికీ ఎటువంటి హామీలు ఇవ్వడం శ్రేయస్కరం కాదు.

i **ధనుస్సు :** ఉద్యోగస్తులు తోటివారితో విందులు, శుభ కార్యాల్లో పాల్గొంటారు. ఇతరులపై ఆధారపడటం మంచిది కాదని గమనించండి. మీ సంతానం పై చదువులు, ఆరోగ్య విషయాల పట్ల శ్రద్ధ వహిస్తారు. కొంతమంది మీ నుంచి ధనం లేక ఇతర్రతా సహాయం అర్థిస్తారు.

j **మకరం :** వృత్తి, ఉద్యోగ విషయాల్లో అందరితో స్నేహంగా ఉండే ప్రయత్నం చేయండి. భవిష్యత్తుకు ఉపయోగపడే నూతన పరిచయాలు బాగా జరుగుతాయి. ఆకస్మిక ప్రయాణాలు చేస్తారు. ఫైనా న్సు, బ్యాంకుల నుంచి పెద్ద మొత్తం ధనం డ్రా చేసే విషయంలో జాగ్రత్త వహించండి. కుటుంబ సభ్యుల ఆరోగ్య నిమిత్తం ఖర్చులు పెరుగుతాయి.

k **కుంభం :** ఉద్యోగస్తులకు కొత్తగా వచ్చిన అధికారులతో సత్సంబంధాలు నెల కొంటాయి. ఖర్చులు ఊహించినవి కావడంతో ఇబ్బంది లంతగా ఉండవు. ఉపా ధ్యాయులు ఒత్తిడి, చికాకులను ఎదుర్కొంటారు. దీర్ఘకాలికంగా వేధిస్తున్న సమస్యలు పరిష్కా రమవుతాయి.

L **మీనం :** బ్యాంకు చెక్కులు ఇచ్చే విషయంలో పునరాలోచన మంచిది. కుటుం బీకుల మధ్య స్వల్ప విషయమే చిలికి చిలికి గాలి వానలా మారుతుంది. ప్రేమికుల అత్యుత్సాహం అనర్థాలకు దారితీస్తుంది. రావలసిన ధనం వసూలు కావటంతో మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి.



# అన్వేషకులు

## సంకీర్తన

లోకం శోకమయం అని గుర్తించిన బుద్ధుడు, దాన్ని తొలగించేందుకు మార్గాన్వేషణ సాగించాడు. దుఃఖం చీకటిలాంటిది. దూషించినా, శపించినా, పోట్లాడినా అది పోదు. చిరుదివ్వె వెలిగిస్తేనే అంధకారం తొలగుతుంది. కాంతికి రణాలే లోకాన్ని సంతోషంతో నింపుతాయి.

అన్ని దుఃఖాలకు మూలకారణం కోరికలని బుద్ధుడు కనుగొన్నాడు. చుట్టుముట్టిన కాంక్షల కారుచీకటి తొలగేలా, మానవాళికి దివ్యమైన మార్గం చూపే దివ్వెను వెలిగించాడు. స్వార్థం, అహంకారం ఉన్నచోట శాంతి అనేకాంతి కిరణానికి చోటు వుండదు. లోకానికి దారిచూపిన మహాత్ములందరూ, ముందుగా తమలోని తిమిరంతో సమరం చేసినవారే. బుద్ధుడిలా కఠోరదీక్ష వహించి, మార్గాన్వేషకులుగా మారినవారే. వారు లోకం సుఖసంతోషాల కోసం తమ సుఖాల్ని వదులుకున్నారు. ప్రకృతి ధర్మాల్ని అసాంతం పరిశీలించారు. చావు పుట్టుకల గుట్టు తెలుసుకున్నారు. శ్రీకృష్ణ భగవానుడు 'గీత' ద్వారా అందించిన సందేశం అదే. ఆధునిక యుగంలో స్వామి రామతీర్థ ఇచ్చిన సమాధానం అదే!

రామతీర్థ రుషీకేశ్‌లో ఉన్నప్పటి సంఘటన ఇది. ఒకరోజు ఆయన బంధువు దుఃఖిస్తూ అక్కడికి వెళ్లాడు. ఆయన ప్రశ్నార్థకంగా చూశారు. ఇంకేముంది నాయనా! అంతా అయిపోయింది. మీ గ్రామం మురళీవాలాలో వుండే నీ కుమారుడు చనిపోయాడు' అన్నాడా బంధువు.

స్వామిలో ఎలాంటి చలనం కనిపించలేదు. 'గాలి వీస్తుంటుంది. నీరు ప్రవహిస్తుంటుంది. అవి ఎంత సహజమో, చావు పుట్టుకలు సైతం అంతే. ఈ సహజ పరిణామానికి నువ్వుగాని, నేను గాని విలపించడం ఎందుకు' అని ప్రశ్నించి ఆయన తిరిగి ధ్యానంలోకి వెళ్లిపోయారు. ప్రకృతి పరమ రహస్యాన్ని విజ్ఞాన శాస్త్రవేత్తలా, ఆధ్యాత్మిక తత్వవేత్తా తెలుసుకోగలడని ఆయన నిరూపించారు.

జపాన్, ఇంగ్లాండ్, ఈజిప్ట్, అమెరికా దేశాల్లో పర్యటిస్తూ రామతీర్థ సత్యాన్వేషణ కొనసాగించారు. 'కార్యసిద్ధి కావాలంటే ముందుగా మనసు చైతన్యవంతం కావాలి. నిరంతర నదీ ప్రవాహంలా అది మారాలి' అని ఆయన తేటతెల్లం చేశారు.

సత్యాన్వేషకులకు తరచుగా గురువులు తారసపడతారు. 'అందరికంటే నేనే గొప్ప, ఎవరి నుంచి ఏమీ నేర్చుకోవాల్సిన అవసరం లేదు' అని భావించేవారికి ఎక్కడా గురువు లభించడు. జీవితానుభవాలతో పండిపోయిన వృద్ధుల్లో పలువురు 'తెలుసుకోవాల్సింది చాలా ఉంది' అనే సత్యాన్ని గ్రహిస్తారు.

రవీంద్రనాథ్ ఠాగూర్ బాల్యం నుంచే కవితలు రాసేవారు. ప్రకృతిని మనోహరంగా వర్ణించేవారు. ఓ రోజు ఓ బంధువు 'నీ భాష బాగుంటుంది. నీ కవిత్వం వినడానికి ఇంపుగా వుంటుంది. అందులోని భావాల్ని నువ్వు అనుభవాల్ని బట్టి రాస్తున్నావా, లేక కల్పనలా' అని సూటిగా ప్రశ్నించాడు. అవన్నీ కల్పనలు కావడంతో, ఠాగూర్ సమాధానం ఇవ్వలేదు. ఆ బంధువు ఒక నవ్వు నవ్వి వెళ్లిపోయాడు. ఆ తరువాత ఒకనాటి సాయంత్రం ఠాగూర్ సముద్రతీరానికి షికారుకెళ్లారు. అక్కడ సూర్యుడు సముద్రజలాల్లో తళతళలాడుతూ ప్రతిఫలిస్తున్నాడు.

సముద్రం ఇవతల ఉన్న ఒక గుంటలోని నీటిలోనూ సూర్యకిరణాల కాంతి పడటాన్ని ఆయన చూశారు. 'నా అన్వేషణ ఫలించింది. పరమేశ్వరుడి ప్రతిబింబాన్ని ప్రతిచోటా దర్శించవచ్చు అనే సత్యం గ్రహించాను' అనుకుంటూ తిరిగి ఇంటికి వెళ్లిపోయారు. ఆనాటినుంచి ఠాగూర్ రాసిన కవితల్లో ప్రకృతి వర్ణనతో పాటు దైవతత్వం ప్రతిఫలించడం మొదలైంది.

ఇదే సత్యం భాగవతం వంటి పురాణగాథల్లోనూ కనిపిస్తుంది. మహర్షులు తమ ఆధ్యాత్మిక అనుభవాల్ని, అన్వేషణ ఫలితాల్ని పురాణాల రూపంలో వెల్లడించారు. అనంతర కాలంలో, ఆధునిక మేధావులు మళ్లీ అన్వేషణ సాగించడం ద్వారా అవే సత్యాల్ని తిరిగి ఆవిష్కరించారు!

# గిరిపుత్రుల జీవితాల్లో ఉన్నత విద్యాకాంతులు





విద్యార్థులను, ప్రజలను ఉద్దేశించి ముఖ్యమంత్రి ప్రసంగించారు.

విజయనగరం జిల్లా మెంటాడ, దత్తిరాజేరు మండలాల్లో 561.88 ఎకరాల్లో రూ.834 కోట్లతో కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయానికి, ఇతర మౌలిక వసతుల కల్పనకు మెంటాడ మండలం చినమేడపల్లిలో ముఖ్యమంత్రి వైయస్.జగన్ సమక్షంలో శంకుస్థాపన చేసిన కేంద్ర విద్య మరియు నైపుణ్యాభివృద్ధిశాఖ మంత్రి శ్రీ ధర్మేంద్రప్రధాన్. అనంతరం దత్తిరాజేరు మండలం మరడాం వద్ద ఏర్పాటు చేసిన బహిరంగసభలో పాల్గొన్న కేంద్ర విద్యాశాఖ మంత్రి శ్రీ ధర్మేంద్రప్రధాన్, ముఖ్యమంత్రి శ్రీ వైయస్.జగన్.

ఈ సందర్భంగా సీఎం శ్రీ వైయస్.జగన్ మాట్లాడుతూ గుండెల్లో పెట్టుకున్న నా గిరిజనజాతికి రుణపడి ఉంటాను... చిక్కటి చిరునవ్వులు, చెరగని ఆప్యాయతల మధ్య ఈ రోజు దేవుడి ఆశీస్సులతో మరో మంచి కార్యక్రమం ఇక్కడ జరుగుతుంది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన కేంద్ర విద్యామంత్రి శ్రీ ధర్మేంద్ర ప్రధాన్ గారికి ఈ వేదిక పై నుంచి అభినందనలు తెలియజేస్తున్నాను. నన్ను నిరంతరం గుండెల్లో పెట్టుకున్న నా గిరిజన జాతికి మీ తమ్ముడిగా, మీ అన్నగా, మీ బిడ్డగా మీ జగన్ ఎప్పటికీ రుణపడి ఉంటాడు. ఈ సభకు వచ్చిన ప్రతి అక్కకూ, చెల్లెమ్మకూ, ప్రతి సోదరుడికీ, స్నేహితుడికీ నిండు మనస్సుతో చేతులు జోడించి పేరు, పేరునా హృదయపూర్వక కృతజ్ఞతలు.

రూ.830 కోట్లతో సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ. ఈ గిరిజన ప్రాంతంలో కేంద్ర గిరిజన విశ్వవిద్యాలయ శాశ్వత భవనాలకు సంబంధించి పునాదులు వేస్తున్నాం. ఇక్కడ జరగబోతున్న కార్యక్రమం దాదాపు రూ.830 కోట్ల ప్రాజెక్టు. మరో మూడు సంవత్సరాలలో ఈ ప్రాజెక్టును జాతికి అంకితం చేయబోతున్నాం. ఈ ప్రాజెక్టును మంజూరు చేసినందుకు ఈ వేదికపై నుంచి ప్రధాని నరేంద్ర మోదీకి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ రోజు మనం ఇక్కడ శంకుస్థాపన చేసిన కార్యక్రమం 2014లో ఆంధ్రప్రదేశ్ విభజన చట్టం ప్రకారం మనకు వచ్చిన విశ్వవిద్యాలయం. గిరిజనులే. అయితే తరతరాలుగా వారిని వెంటాడుతున్న పేదరికం, ఇప్పటికీ కూడా మిగతా ప్రపంచంలో సమం కాని వారి జీవన ప్రమాణాలు, ప్రత్యేకించి వారి జీవితాలను మార్చే విద్య, వైద్యం, వ్యవసాయ రంగాల్లో ఇప్పటికీ కూడా ఇంకా బాహ్యప్రపంచంతో అడుగులు వేసే కార్యక్రమంలో వాళ్లు ఇంకా వెనుకబడే ఉన్నారు. ఈ రోజు నేను గర్వంగా చెప్పగలుగుతాను. ఈనాలుగేళ్ల పరిపాలనలో మీ బిడ్డ ప్రభుత్వంలో... విద్య, వైద్యం, వ్యవసాయం పరంగాకానీ, సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా, జెండర్ పరంగా మన ప్రభుత్వం గిరిజనులు గుండెల్లో పెట్టుకుని అడుగులు వేశాం. మారుతున్న ప్రపంచంలో వారి జీవన ప్రమాణాలు పెంచడానికి కానీ, మిగితా ప్రపంచం దోపిడీ నుంచి గిరిజనులను రక్షించే విషయంలో కానీ అన్ని రకాలుగా అండగా నిలబడ్డాం.

వారిని ప్రపంచంలో నిలబెట్టే విధంగా ఉన్నత విద్యను వారికి అందించాలి. ఈ రోజు అలాంటి సంకల్పంతోనే తరతరలాలుగా నిర్లక్షానికి గురైన నా ఎస్సీ, నా ఎస్టీ, నా బీసీ, నా మైనార్టీ సోదరుల కోసం.. ప్రాథమిక విద్య దగ్గర నుంచి మొదలు ఉన్నత విద్య వరకు అన్ని దశల్లోనూ...వారు చదువుకునే మీడియం దగ్గర నుంచి వారికి అందే సదుపాయాల వరకు అన్నింటిలోనూ ఈ నాలుగు సంవత్సరాల కాలంలో విప్లవాత్మక మార్పులతో అడుగులు ముందుకు వేశాం.

**గిరిపుత్రుల అభివృద్ధి కోసం...**

గిరిపుత్రుల అభివృద్ధి పట్ల మనందరి ప్రభుత్వం ఎంత బాధ్యతగా, దూరదృష్టితో వ్యవహరిస్తోందో నాలుగు మాటల్లో పంచుకుంటాను. వారి విద్య, సాధికారత కోసం, ప్రపంచంతో పోటీ పడే పరిస్థితి రావాలని, ఆ పోటీలో మన పిల్లలు గెలవాలని, వారు చదువుకొనే మీడియంలో మార్పులు తీసుకొచ్చాం. ఇవాళ గవర్నమెంట్ బడులు... ఇంగ్లీష్ మీడియం వైపు అడుగులు వేసే పరిస్థితి ఉందని మన రాష్ట్రంలో ఉందని గర్వంగా చెబుతున్నాను. 3వ తరగతి నుంచి సబ్జెక్ట్ టీచర్ కాన్సెప్ట్ మన ప్రభుత్వ బడులలో అమలవుతోంది. నాడు–నేడుతో వారు




**గిరిపుత్రుల జీవితాల్లో ఉన్నత విద్యాకాంతులు**

రాష్ట్రంలో ఈ సెంట్రల్ యూనివర్సిటీ రెండోది. ఈ ప్రాజెక్టు గిరిపుత్రుల జిల్లాల్లో వారి జీవితాల్లో ఉన్నతవిద్యాకాంతులు నింపడానికి రాబోయే రోజుల్లో ఎంతగానో ఉపయోగపడుతుంది. ఈ రోజు గిరిజన మిత్రుడిగా, గిరిజన పక్షపాతిగా ఈ రోజు ఇక్కడ జరగబోతున్న కార్యక్రమం ద్వారా రాబోయో రోజుల్లో మన గిరిజనులు ప్రపంచంతో పోటీపడే గొప్ప అడుగుకు బీజం పడబోతుంది.

గిరిపుత్రులది స్వచ్ఛమైన మనసు.

మామూలుగా కూడా నా మనసులో ఎప్పుడూ ఉండేది. గిరిజనులు స్వచ్ఛమైన మనసు కలిగిన వాళ్లు. కల్మషం లేని మనుషులు ఎవరైనా ఉన్నారంటే అది చదువుతున్న స్కూళ్ల రూపురేఖలు పూర్తిగా మార్చబడుతూ కనిపిస్తున్నాయి. విద్యాకానుకతో బడి పిల్లల రూపాన్ని, బైలింగువల్ విధానంతో వారి టెక్ట్సుబుక్సనూ మార్చగలిగాం. ఇదే గిరిజన ప్రాంతంలో చిన్నపిల్లల దగ్గరనుంచి మొదలు, బాలింతలు, గర్భవతులు వరకూ కూడా వారిని బాగా చూసుకునే దిశగా అడుగులు వేస్తూ.. సంపూర్ణ పోషణం ప్లస్, చిన్న పిల్లలకు గోరుముద్ద స్కీంతో వారు తీసుకునే ఆహారంలో కూడా మార్పులు తీసుకురాగలిగాం. ప్రతి గవర్నమెంట్ బడిలో 6వ తరగతి నుంచి ప్రతి క్లాస్ రూమ్‌ను డిజిటలైజ్ చేస్తూ... ఇంటరాక్టివ్ ఫ్లాట్ ఫ్యానెల్స్ (ఐఎఫ్‌పీ)లను ఏర్పాటు చేస్తున్నాం. గవర్నమెంట్ బడుల్లో చదువుతున్న పిల్లలు 8వ తరగతికి వస్తే ఆ పిల్లలందరికీ వారి చేతిలో ట్యాబ్స్ ఉంచే కార్యక్రమం ఒక్క మన రాష్ట్రంలోనే జరుగుతోంది. చదువులను ప్రోత్సహిస్తూ కల్యాణమస్తు, షాదీ తోఫా అనే కార్యక్రమాలను తీసుకొచ్చాం.

**గిరిజన యూనివర్శిటీ మరో మైలురాయి : జిల్లా కలెక్టర్**

గిరిజన ప్రాంత ప్రజల ఆకాంక్షలకు అద్దంపడుతూ ఏర్పాటు కాబోతున్న కేంద్రీయ విశ్వ విద్యాలయం మరో మైలురాయి వంటిదని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి.ఎస్ అన్నారు. దీని ద్వారా ఇక్కడ యువతకు బంగారు భవిష్యత్తు లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో భాగంగా మరడాం వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభలో కలెక్టర్ ప్రారంభోపాన్యాసం చేశారు. విశ్వ విద్యాలయం ఏర్పాటులో భాగంగా చేపట్టిన భూసేకరణ, ఇతర చర్యల గురించి వివరించారు. 561 ఎకరాల భూమిని యూనివర్శిటీ యాజమాన్యంకు అప్పగించామని గుర్తు చేశారు. 42 నెలల్లో గుర్తించిన ఈ ప్రాంతంలో విశ్వవిద్యాలయ నిర్మాణ పనులు పూర్తి



అయిపోతాయని అన్నారు. గిరిజన ప్రాంత ప్రజల కళలు, సంస్కృతీ సంప్రదాయాలకు యూనివర్శిటీ చక్కని వేదికగా మారుతుందని పేర్కొన్నారు. విద్య, పరిశోధనలు మరింత పెరుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. వలసలు ఆగిపోతాయని, చక్కని ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు. రూ.834 కోట్లతో నిర్మాణాలు జరుగుతాయని, మొదటి దశలో భాగంగా రూ.420 కోట్లతో కొన్ని పనులు ప్రారంభయ్యాయని చెప్పారు. ఇప్పటికే ఏయూ భవనాల్లో తాత్కాలిక తరగతులు ప్రారంభమయ్యాయని కలెక్టర్ గుర్తు చేశారు. యూనివర్శిటీ నిర్మాణంలో భాగంగా రోడ్లు, తాగునీటి సదుపాయం, విద్యుత్ ఇతర మౌలిక వసతుల కల్పనకు, రైతులకు నష్ట పరిహారం చెల్లింపు నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం రూ.58.49 కోట్లు వెచ్చిస్తోందని వివరించారు. అనంతరం కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిలను డిప్యూటీ సీఎం రాజన్నదొర, జిల్లా యంత్రాంగం సత్కరించి బొబ్బిలి వీణలను బహూకరించారు.

**కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారం మరువలేనిది : వీసీ కట్టిమణి**

కేంద్రీయ గిరిజన విశ్వ విద్యాలయం ఏర్పాటులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారం మరువలేనిదని వీసీ కట్టిమణి అన్నారు. సభలో భాగంగా ఆయన మాట్లాడుతూ స్థానికంగా అందుతున్న సహకారం, కేంద్రం నుంచి వస్తున్న సహకారం గురించి వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం అనుకున్న సమయానికి 561 ఎకరాల భూమిని అప్పగించిందని చెప్పారు. రోడ్లు, విద్యుత్, తాగునీటి సదుపాయం కోసం పూర్తి సహకారం అందిస్తోందని గుర్తు చేశారు.

భూములిచ్చిన రైతులకు సకాలంలో నష్ట పరిహారం చెల్లించి ప్రక్రియను సజావుగా నిర్వహించిందని కితాబిచ్చారు. ఈ ప్రాంతంలో గిరిజన యూనివర్శిటీ రావటం విప్లవాత్మకమైన మార్పుకు సంకేతమని పేర్కొన్నారు. గిరిజన ప్రాంత విద్యార్థులకు ఇదొక వరమని, మాతృభాషలో విద్యాభ్యాసం చేసే విద్యార్థులకు చక్కని అవకాశమని అన్నారు. యూనివర్శిటీ ఏర్పాటుతో ఈ ప్రాంతంలో విప్లవాత్మకమైన మార్పు వస్తుందని జోస్యం చెప్పారు. అనంతరం కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిలను దుశ్శాలువాలతో సత్కరించి జ్ఞాపికలను బహుకరించారు.

కార్యక్రమంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర, జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, అరకు ఎంపీ గొడ్డేటి మాధవి, రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జె. శ్యామలరావు, వీసీ కట్టిమణి, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి.ఎస్, ఎమ్మెల్సీలు సురేష్ బాబు, రఘురాజు, ఎమ్మెల్యేలు అలజంగి జోగారావు, కడుబండి శ్రీనివాసరావు, బొత్స అప్పలనరసయ్య, శంబంగి చిన వెంకట అప్పలనాయుడు, పుష్ప శ్రీవాణి, ఎస్టీ కమిషన్ ఛైర్ పర్శన్ డా.జి.వి.జి. శంకరరావు, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సంజీవదేవ్ కు ఘనంగా నివాళి



ములగాడ( విజయభాను న్యూస్) : ప్రముఖ చిత్రకళా విమర్శకులు, చిత్రకారుడు,రచయిత తాత్వికుడు, పర్యాటకుడు, మానవతావాది డా, సంజీవదేవ్ 24వ వర్ధంతి శుక్రవారం గాజువాక స్కూల్ ఆఫ్ వండర్ కిడ్స్ లో జరిగింది. చిత్రకళా పరిషత్ ప్రధాన కార్యదర్శి సుంకర చలపతిరావు సంజీవదేవ్ జీవిత విశేషాలను వివరించారు. పరిషత్ గౌరవ అధ్యక్షులు జి.కె విశ్వనాధరాజు సంజీవదేవ్ సాహిత్యం గురించి వివరించారు. కార్యక్రమంలో తుంపాల శ్రీరామమూర్తి, డివస్ మనోహర్,పాఠశాల ప్రిన్సిపాల్ వాణి, రామనాయుడు పలువురు విధ్యార్దులు పాల్గొన్నారు.

# ఓటర్ చేతన్ మహాఅభియాన్ ద్వారా కొత్త ఓట్లు నమోదు



గాజువాక (విజయభాను న్యూస్) : పాతకర్నవానిపాలెం 107 పోలింగ్ బూత్ లో ఓటరు నమోదు కార్యక్రమం నియోజకవర్గ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు ఆద్వర్యంలో నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి పిలుపు మేరకు రెండు రోజులపాటు ప్రత్యేక ఓటరు నమోదు మరియు దొంగ ఓట్ల గుర్తించి అధికారులకు పిర్యాదు కార్యక్రమం చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు సిరసపల్లి అప్పారావు , చినగంట్యాడ మండల ప్రదాన కార్యదర్శి రాజశేఖర్ ,ఐటి సెల్ ఇంచార్జ్ రామస్వామి , కోకన్వీనర్ రామునాయుడు , నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ శ్రీ సత్తమ్మ తల్లికి గాజులతో మహాలక్ష్మి అమ్మవారు అలంకరణ




గాజువాక( విజయభాను న్యూస్) : జీవీఎంసీ 65వ వార్డులో భానోజీ కాలనీ రాజీమార్గం కొండ మీద కొలువై ఉన్న శ్రీశ్రీశ్రీ సత్తెమ్మ తల్లి అమ్మవారికి పదివేల 16 ల గాజులతో శ్రావణమాసం సందర్భంగా శ్రీశ్రీశ్రీ సత్తమ్మ తల్లి కమిటీ ఆధ్వర్యంలో పండగ మూడు రోజుల్లో భాగంగా మొదటి రోజు సత్తమ్మ తల్లికి గాజులతో అలంకరించి వరలక్ష్మి తల్లిగా దర్శనమిస్తున్న సత్తెమ్మ తల్లి. భక్తిశ్రద్ధలతో ఆ తల్లికి కలశ స్థాపన చేసి కుంకుమ పూజలలో భారీ సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకోవడానికి ముఖ్య అతిథులుగా గాజువాక జోనల్ కమిషనర్ పొందూరు సింహాచలం విచ్చేసి అమ్మవారిని దర్శించుకొని అనంతరం పండగ పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కోరిన కోరికలు తీర్చే కల్పవల్లి సత్తమ్మ తల్లి ఆ తల్లి కరుణాకటాక్షం ప్రతి ఒక్కరిపై ఉండాలని అంతేకాకుండా సత్తమ్మ తల్లి కమిటీ వారికి కూడా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. ప్రతి సంవత్సరం కూడా అమ్మవారి పండగ ఘనంగా నిర్వహిస్తున్నారని మూడు రోజులు పాటు వచ్చే భక్తులకు ఏ ఆటంకాలు లేకుండా కమిటీ వారు జాగ్రత్తలు వహిస్తున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ సూరిశెట్టి శివ,శరగడం కోటి,శరగడం సత్యనారాయణ, మల్ల సత్తిబాబు, పెతకం శెట్టి జోగా అప్పారావు, 76వ వార్డు వైసిపిఇంచార్జ్ దొడ్డి రమణ మద్దాల అప్పారావు గణేష్ పెద్ద అప్పారావు,శివ, శ్రీను, సురేష్, శేఖర్ శివ,ప్రకాష్, కోయిలాడు శివ,బి శెట్టి సింహాచలం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# మధుమేహానికో కోత

## ఎండోస్కోపిక్ బేరియాట్రిక్ చికిత్సలు







అసలే ఊబకాయం. ఆపై మధుమేహం. రెండూ కలిస్తే అగ్నికి ఆజ్యం తోడైనట్టే. బరువు తగ్గితే రెండింటినీ అదుపు చేసుకోవచ్చు. ఇందుకు ఆహార, వ్యాయామ నియమాలు కీలకమన్నది నిజమే గానీ నూటికి పది మందికే ఇవి ఉపయోగపడుతున్నాయి. మిగతావారి సంగతేంటి? ఇలాంటివారి కోసమే బేరియాట్రిక్ శస్త్రచికిత్సలు పుట్టుకొచ్చాయి. ఇవీ అందరికీ చేయటం కుదరదు. చాలామంది శస్త్రచికిత్సల మాట వినగానే బెంబేలెత్తి పోతుంటారు కూడా. ఈ నేపథ్యంలో మధ్యేమార్గంగా ఎండోస్కోపిక్ బేరియాట్రిక్ పద్ధతులు సరికొత్త ఆశలు రేపుతున్నాయి.

ఊబకాయం పెద్ద సమస్య. దీంతో మధుమేహం ముప్పు పెరుగుతుంది. మధుమేహం మరింత తీవ్రమవుతుంది కూడా. రోజురోజుకీ వీటి బారినపడుతున్నవారి సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. జాతీయ కుటుంబ ఆరోగ్య గణన ప్రకారం.. తెలంగాణలో 41.7% మంది మగవారు, 40.2% మంది మహిళలు అధిక బరువు లేదా ఊబకాయం గలవారే. ఆంధ్రప్రదేశ్‌లోనైతే 44.4% మంది మగవారు, 37.7% మంది మహిళలు వీటితో సతమతమవుతున్నారు. అంతేకాదు.. పెద్దవారిలో సుమారు 20% మంది మధుమేహంతోనూ బాధపడుతున్నారు. ఊబకాయానికీ మధుమేహానికీ ప్రత్యక్ష సంబంధం ఉంటుండటం.. ఇవి రెండూ గలవారికి గుండెజబ్బులు, కాలేయానికి, క్లోమానికి కొవ్వు పట్టటం, అవయవాల చుట్టూ కొవ్వు పేరుకోవటం, కీళ్లు అరగటం, స్తంభన లోపం వంటి సమస్యల ముప్పు పెరుగుతుండటం వల్ల బరువు తగ్గించుకోవటం తక్షణ ప్రాధాన్యంగా మారిపోయింది. కనీసం 10% బరువు తగ్గినా సమస్యలను చాలావరకు తగ్గించుకోవచ్చు. ఇందుకు నిన్న మొన్నటి వరకు జీవనశైలి మార్పులు తప్ప మరో మార్గం కనిపించేది కాదు. వీటితో ఫలితం కనిపించకపోతే ఇక అంతే అనుకునేవారు. బరువును తగ్గించే బేరియాట్రిక్ శస్త్రచికిత్సలు అందుబాటులోకి రావటంతో కొత్త ఆశలు చిగురించాయి. అయితే శస్త్రచికిత్సలు చాలామందికి అనువైనవి కాకపోవటం, వీటిని చేయించుకోవటానికి భయపడటం పెద్ద అవరోధంగా మారింది. ఇలాంటి ఇబ్బందులను తప్పించటానికి ఎండోస్కోపిక్ పద్ధతిలో చేసే చికిత్సలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. వీటి ఉద్దేశం- పొట్ట మీద ఎలాంటి కోత పెట్టకుండానే లోపల్నుంచే జీర్ణాశయ పరిమాణాన్ని తగ్గించటం, పేగుల పనితీరును మార్చటం.

### రెండు పద్ధతులు..

బేరియాట్రిక్ ఎండోస్కోపీ పద్ధతులను జీర్ణాశయానికే పరిమితమయ్యేవి, పేగుల పనితీరును మార్చేవి.. ఇలా రెండు రకాలుగా విభజించుకోవచ్చు. జీర్ణాశయానికి చేసే చికిత్సలు బరువు తగ్గటానికి.. చిన్నపేగుల్లో చేసే చికిత్సలు మధుమేహం అదుపులోకి రావటానికి తోడ్పడతాయి.

### 1. జీర్ణాశయ చికిత్సలు

తిండి తగ్గితే బరువు తగ్గుతుంది. ఇది అందరికీ తెలిసిందే. ఆ విషయం తెలిసినా తిండి తగ్గించుకోలేకపోతే? జిహ్వా చాపల్యాన్ని ఆపుకోలేకపోతే? ఇలాంటివారి కోసం పురుడు పోసుకున్నవే జీర్ణాశయ పరిమాణాన్ని తగ్గించే చికిత్సలు.

బుడగ అమర్చటం (ఇంట్రాగ్యాస్ట్రిక్ బెలూన్) జీర్ణాశయంలో బెలూన్‌ను ప్రవేశపెట్టి, తిండిని తగ్గించేలా చేయటం దీని ప్రత్యేకత. బెలూన్లలో ఓర్బెరా, ఓబలాన్, ట్రాన్స్‌పైలోరిక్ వంటి రకాలున్నాయి. బెలూన్‌ను ఎక్కడ ఉంచాలి? ఎప్పుడు తీయాలి? అనే దాన్ని బట్టి ఎవరికేది ఉపయోగపడుతుందన్నది నిర్ణయిస్తారు. అవసరమైతే రెండు, మూడు బెలూన్లు ప్రవేశపెట్టొచ్చు. ఓర్బెరా బెలూన్‌ను లోపలికి పంపించాక, దాన్ని చేరుకొని సెలైన్ ద్రావణంతో నింపుతారు. ఓబలాన్ బెలూన్ మాత్రలా ఉంటుంది. దీనికి ఒకవైపున సన్నటి గొట్టం ఉంటుంది. ముందు గొట్టాన్ని పట్టుకొని మాత్రను మింగిస్తారు. అల్ట్రాసౌండ్ పరీక్షలో చూస్తూ జీర్ణాశయంలో అవసరమైన చోట కుదురుకునేలా చేస్తారు. ఇది స్థిరపడ్డాక గొట్టం ద్వారా బెలూన్‌లోకి గాలిని నింపుతారు. అవసరమైతే ప్రతి నాలుగు వారాలకు ఒకటి చొప్పున ఇలాంటి బెలూన్లను మూడు వరకు అమరుస్తారు. ట్రాన్స్‌పైలోరిక్ బెలూన్ అయితే కొద్దిగా మత్తుమందు ఇచ్చి అమర్చాల్సి ఉంటుంది. ఇందులో పెద్ద బెలూన్‌కు మరో చిన్న బెలూన్ అనుసంధానంగా ఉంటుంది. ఎండోస్కోప్ ద్వారా దీన్ని లోపలికి పంపించి, సెలైన్ ద్రావణంతో నింపుతారు. పెద్ద బెలూన్ జీర్ణాశయంలోనే ఉంటుంది. చిన్న బెలూన్ అక్కడే ఉండొచ్చు లేదూ చిన్నపేగులోకి జారిపోవచ్చు. ఈ ప్రక్రియ 15-30 నిమిషాల్లోనే పూర్తవుతుంది. కొద్ది గంటల్లోనే ఇంటికి వెళ్లిపోవచ్చు. పద్ధతి ఏదైనా బెలూన్ చేసే పని ఒక్కటే. జీర్ణాశయం పరిమాణాన్ని తగ్గించటం. దీంతో కొంచెం తినగానే కడుపు నిండిన భావన కలుగుతుంది. తిండి తక్కువగా తినటం వల్ల బరువు తగ్గుతుంది. గ్లూకోజూ అదుపులోకి వస్తుంది.

శరీర ఎత్తు, బరువుల నిష్పత్తి (బీఎంఐ) 30-40 గలవారికి, జీవనశైలి మార్పులను కచ్చితంగా పాటించటానికి అంగీకరించినవారికి బెలూన్ చికిత్స చేస్తారు. ఇంతకుముందు జీర్ణాశయ, అన్నవాహిక సర్జరీలేవీ చేయించుకొని ఉండకూడదు కూడా. సాధారణంగా బెలూన్‌ను ఏడాది దాటాక తీస్తారు.

### లోపల్నుంచి కుట్టటం (స్లీవ్ గ్యాస్ట్రోప్లాస్టీ)

జీర్ణాశయాన్ని కత్తిరించకుండా లోపల్నుంచే కుట్లు వేసి, సైజు తగ్గించటం దీనిలోని కీలకాంశం. ముందుగా స్వల్పంగా మత్తుమందు ఇచ్చి, నోటి ద్వారా ఎండోస్కోపీని జీర్ణాశయంలోకి పంపిస్తారు. తర్వాత ఒంపు తిరిగి ఉండే జీర్ణాశయం వైపున లోపల్నుంచే అధునాతన పరికరంతో కుట్లు వేస్తారు. దీంతో జీర్ణాశయం గొట్టం మాదిరిగా, అరటిపండు ఆకారంలోకి మారుతుంది. జీర్ణాశయం సైజు సుమారు 70-80% వరకు తగ్గిపోతుంది. అందువల్ల కొంచెం తినగానే కడుపు నిండుతుంది. జీర్ణాశయం కేలరీలు గ్రహించుకోవటమూ తగ్గుతుంది. ఆహారం ఎక్కువసేపు అక్కడే ఉండటం వల్ల చాలాసేపు ఆకలి వేయకుండానూ ఉంటుంది. ఇవన్నీ బరువు, గ్లూకోజు తగ్గటానికి తోడ్పడతాయి.

బేరియాట్రిక్ సర్జరీ సరిపడనివారు, సర్జరీ ఇష్టం లేనివారు దీన్ని చేయించుకోవచ్చు. 18 ఏళ్లు పైబడి, బీఎంఐ 30 కన్నా ఎక్కువగా ఉండేవారికే దీన్ని చేస్తారు. బెలూన్‌తో పోలిస్తే ఇది దీర్ఘకాలం.. 4-5 ఏళ్ల వరకు బరువు అదుపులో ఉండేలా చేస్తుంది. కుట్లు జీవితాంతం ఉన్నా ఏమీ కాదు. దుష్ప్రభావాలేవీ ఉండవు. జీర్ణాశయం స్వభావం, పనితీరు ఏమీ మారదు. పోషకాల లేమి తలెత్తదు.

### 2. చిన్నపేగు చికిత్సలు

ఇవి ప్రధానంగా మధుమేహం కోసం ఉద్దేశించినవి. మనం తిన్న ఆహారం జీర్ణమై, అందులోని పోషకాలు ఒంట బట్టటానికి చిన్నపేగు కీలకం. గ్లూకోజు స్థాయులను తగ్గించే జీఎల్‌పీ-1 వంటి హార్మోన్లు ఇందులోనే ఉత్పత్తి అవుతుంటాయి. నిజానికి చిన్నపేగు మొత్తం ఒకటే అయినా పోషకాలను గ్రహించుకోవటంలో ఒకో భాగం ఒకోలా ఉపయోగపడుతుంది. దీన్ని డియోడినం (తొలిభాగం), జెజునం (మధ్యభాగం), ఇలియం (చివరిభాగం) అని మూడు భాగాలుగా విభజించుకోవచ్చు. ఇవి జీవక్రియల్లో వేర్వేరు పనులను నిర్వర్తిసుంటాయి. అందుకే మధుమేహ నియంత్రణలో ఇప్పుడు చిన్నపేగు మీదే ఎక్కువ దృష్టి కేంద్రీకరిస్తున్నారు. మున్ముందు మధుమేహ చికిత్సలో ఇలాంటి శస్త్రచికిత్స పద్ధతులే ప్రధానం కానున్నాయి.

### పేగులో గొట్టం (డియోడినల్-జెజునల్ బైపాస్ లైనర్)

దీన్ని డియోడినల్ స్లీవ్ అనీ అంటారు. తిన్న ఆహారాన్ని చిన్నపేగు తొలిభాగం, మధ్యభాగం మొదట్లో జీర్ణం కాకుండా చేయటం దీని ఉద్దేశం. ఎండోస్కోప్ ద్వారా మృదువైన, పలుచటి పొరతో కూడిన గొట్టంలాంటి పరికరాన్ని (ఎండోబ్యారియర్) చిన్నపేగు మొదట్లో అమర్చటం ఇందులోని కీలకాంశం. పరికరం సుమారు 60 సెంటీమీటర్ల పొడవుంటుంది. కిరీటంలా ఉండే దీని తలభాగాన్ని జీర్ణాశయం అడుగున బిగించి, కింది భాగాన్ని చిన్నపేగులో జెజునం మధ్యలోకి జారవిడుస్తారు. తర్వాత రంగు ద్రవాన్ని లోపలికి పంపించి పరికరం సరిగా కుదురుకుందో లేదో చూస్తారు. ఎండోబ్యారియర్ మూలంగా జీర్ణాశయంలో ముద్దగా మారిన ఆహారం డియోడినం, జెజునం తొలిభాగంలో జీర్ణం కాకుండానే కిందికి వెళ్లిపోతుంది. ఫలితంగా పేగులు పోషకాలు గ్రహించుకోవటం తగ్గుతుంది. ఇన్సులిన్ ఉత్పత్తిని ప్రేరేపించే జీఎల్‌పీ-1 హార్మోన్ స్థాయులు పెరగటానికీ ఇది తోడ్పడుతుంది. ఇలా రక్తంలో గ్లూకోజు స్థాయులు తగ్గేలా చేస్తుంది. జీఎల్‌పీ-1 హార్మోన్ మెదడు మీదా ప్రభావం చూపుతుంది. కడుపు నిండిన భావన కలిగించి, బరువు తగ్గటానికి దోహదం చేస్తుంది.

మధుమేహం నియంత్రణలో లేని ఊబకాయులకు, బేరియాట్రిక్ సర్జరీ సరిపడనివారికి, భారీ ఊబకాయులకు, ఇతరత్రా శస్త్రచికిత్సల కోసం గ్లూకోజు మోతాదులు తగ్గించుకోవాలని అనుకునేవారికిది బాగా ఉపయోగపడుతుంది. ఇది గంటలోనే పూర్తయ్యే చికిత్స. అదే రోజు ఇంటికి వెళ్లిపోవచ్చు. గొట్టాన్ని ఆరు నెలల తర్వాత తొలగించొచ్చు. కావాలంటే ఏడాది వరకు కొనసాగించొచ్చు. అవసరమైతే మార్చి, కొత్తది వేసుకోవచ్చు. దీంతో రక్తంలో మూడు నెలల గ్లూకోజు సగటును తెలిపే హెచ్‌బీఏ1సీ 1.5-2% వరకు తగ్గుతున్నట్టు అధ్యయనాలు చెబుతున్నాయి. బరువు కూడా 10-12% వరకు తగ్గటం విశేషం.

### జిగురుపొరను సరిదిద్దటం (డియోడినల్ మ్యూకోజల్ రీసర్ఫేసింగ్)

మధుమేహంతో బాధపడేవారిలో చిన్నపేగు తొలిభాగంలోని జిగురుపొర (మ్యూకస్) మందంగా తయారవుతుంది. దీంతో గ్లూకోజు మోతాదులను నియంత్రించే హార్మోన్ల ఉత్పత్తి తగ్గుతుంది. దెబ్బతిన్న పొరను తొలగించి, పునరుత్తేజితం చేస్తే గ్లూకోజు స్థాయులూ నియంత్రణలోకి వస్తాయి కదా. డియోడినల్ మ్యూకోజల్ రీసర్ఫేసింగ్ (డీఎంఆర్) చేసే పని ఇదే. ఇందులో ముందుగా నోటి ద్వారా డియోడినంలోకి ఎండోస్కోప్‌ను పంపిస్తారు. అనంతరం జిగురుపొరలోకి సెలైన్ ద్రావణాన్ని ఎక్కించి, ఇతర పొరలు వేరయ్యేలా చేస్తారు. ఎండోస్కోప్ ద్వారా మరో ప్రత్యేక గొట్టాన్ని పంపిస్తారు. దీని చివర ఉండే వేడి బెలూన్ సాయంతో మందంగా మారిన జిగురుపొరను కాల్చేస్తారు. కొంత కాలానికి అక్కడ కొత్త జిగురుపొర పుట్టుకొస్తుంది.

### జిగురుపొరను కాల్చటం పునరుత్తేజితమైన జిగురుపొర

మందులతో గ్లూకోజు నియంత్రణలో రానివారికిది సురక్షితమైన, సమర్థమైన చికిత్స అనుకోవచ్చు. దీంతో హెచ్‌బీఏ1సీ 1.5-2% వరకు తగ్గుతుంది. ఒక మాదిరి మధుమేహం గలవారికి మందుల అవసరం తప్పుతున్నట్టు, మధుమేహం మరీ ఎక్కువగా గలవారు మందుల మోతాదులు తగ్గించుకుంటున్నట్టు న్నట్టు అధ్యయనాలు చెబుతున్నాయి. దీన్ని చేయించుకున్నాక అదే రోజు ఇంటికి వెళ్లిపోవచ్చు. కాకపోతే ఇది తాత్కాలిక ప్రక్రియ. అవసరమైతే ఆర్నెల్లకోసారి చేయాల్సి ఉంటుంది. మనదేశంలో దీన్ని ప్రయోగాత్మకంగానే చేస్తున్నారు.

### జాగ్రత్తలు పాటించటం తప్పనిసరి

బరువు, మధుమేహ చికిత్సలు చేయించుకున్నాక తొలి వారంలో ద్రవాలు మాత్రమే తీసుకోవాల్సి ఉంటుంది. లి 2-3 వారాల వరకు ద్రవాలతో పాటు మెత్తటి పదార్థాలు తినొచ్చు. లి 4వ వారం నుంచి రోజువారీ ఆహారం తీసుకోవచ్చు గానీ కేలరీలు తక్కువగా లభించేలా చూసుకోవాలి. లి ఆ తర్వాత కూడా ఆహార, వ్యాయామ నియమాలు కచ్చితంగా పాటించాలి.

# పుచ్చపండు లాంటి ఆరోగ్యం!



ఎండకాలం వస్తోందనగానే అందరి చూపు పుచ్చపండ్ల మీదికి మళ్లుతుంది. ఎర్రటి గుజ్జుతో కూడి, చూడగానే నోరూరించే వీటిల్లో నీటిశాతం చాలా ఎక్కువ. సుమారు 95% వరకూ నీరే ఉంటుంది. పుచ్చపండులో బీటా కెరొటిన్, విటమిన్ సి వంటి పోషకాలు దండిగా ఉంటాయి. ఇవి యాంటీఆక్సిడెంట్లుగానూ పనిచేస్తాయి. అంటే రోగనిరోధకశక్తి పెంపొందటానికి తోడ్పడతాయన్నమాట. పుచ్చపండు మాత్రమే కాదు.. తీయ దోస (హనీడ్యూ), ఖర్బూజా (క్యాంటలోప్) సైతం దీని కోవకు చెందినవే. ఖర్బూజాను ఒక ముక్క (80 గ్రాములు) తిన్నా ఆ రోజుకు అవసరమైన విటమిన్ సి, విటమిన్ ఎ మోతాదులో సగం వరకు లభిస్తాయి. వీటిల్లోని పోషకాలు మన ఆరోగ్యానికి ఎలా ఉపయోగపడతాయో చూద్దామా. కంటి చూపు మెరుగు: పుచ్చపండు గుజ్జు ఎర్రటి రంగులో ఉండటానికి కారణం బీటా కెరొటిన్. ఇది చర్మం, ఎముకలు ఆరోగ్యంగా ఉండటానికి చాలా ముఖ్యం. వయసు పెరుగుతున్నకొద్దీ కంట్లోని రెటీనా మధ్యభాగం క్షీణించటం మూలంగా చూపు తగ్గిపోయే సమస్యనూ ఇది నివారిస్తుంది. ఖర్బూజాలోని ల్యూటీన్, జియాగ్జాంతీన్ సైతం కంటి ఆరోగ్యానికి ఎంతగానో ఉపయోగపడతాయి. రక్త ప్రసరణ ఉత్తేజం: పుచ్చపండు గుజ్జు, తొక్కలో సిట్రులిన్ అనే అమైనో ఆమ్లం దండిగా ఉంటుంది. ఇది నైట్రిక్ ఆక్సైడ్ ఉత్పత్తయ్యేలా ప్రేరేపిస్తుంది. ఫలితంగా రక్తనాళాలు విప్పారతాయి. అవయవాలకు రక్త ప్రసరణ మెరుగవుతుంది.

**రక్తపోటు అదుపు:** పొటాషియం మూత్రం ఎక్కువ వచ్చేలా చేస్తుంది. దీంతో రక్తపోటు తగ్గుముఖం పడుతుంది. అందువల్ల పొటాషియం తగినంతగా లభించాలంటే పుచ్చపండు తింటే సరి. ఇలా రక్తపోటు అదుపులో ఉండేలా చేసుకోవచ్చు. మరోవైపు దీనిలోని లైకోపేన్ గుండెజబ్బు ముప్పు తగ్గటానికీ తోడ్పడుతుంది.

**పుండ్లు మాన్పుతుంది:** ఆర్జినైన్ అనే అమైనో ఆమ్లం ఉత్పత్తి కావటంలో పుచ్చపండులోని సిట్రులిన్ పాలు పంచుకుంటుంది. ఆర్జినైన్ రోగనిరోధక వ్యవస్థను ఉత్తేజితం చేస్తుంది. అలాగే పుండ్లు త్వరగా మానటానికీ దోహదం చేస్తుంది.

**విషతుల్యాలు పోగొడుతుంది:** పుచ్చపండులో నీరు ఎక్కువగా ఉంటుంది కదా. పైగా ఇందులో ఖనిజాల పాళ్లు మెండు. అలాగే ఒంట్లో ఆమ్ల స్వభావాన్నీ తగ్గిస్తుంది. మూత్రం ఎక్కువగా వచ్చేలా చేస్తుంది. అందువల్ల ఒంట్లో పేరుకుపోయిన విషతుల్యాలు పోగొట్టుకోవాలని భావించేవారికిది ఎంతగానో ఉపయోగపడుతుంది.

**తక్షణ శక్తి:** పుచ్చపండు తేలికగా జీర్ణమవుతుంది. మంచి పిండి పదార్థాలు సైతం ఉండటం వల్ల తక్షణ శక్తినిస్తుంది. అందువల్ల నీరసం, నిస్సత్తువ వంటివి వెంటనే తగ్గుతాయి. మానసికంగానూ మంచి హుషారు, ఉత్సాహం చేకూరుతాయి.

**పలుకులూ మేలే:** పుచ్చకాయ గింజల్లోని పలుకుల్లో ఉండే ఆరోగ్యకరమైన అసంతృప్త కొవ్వులు సైతం మేలు చేసేవే. వీటిల్లో పీచు కూడా ఎక్కువగానే ఉంటుంది. ఇవన్నీ గుండె ఆరోగ్యాన్ని ఇనుమడింపజేసేవే.

# ఎందుకీ నోటిపూత? సమస్య-సలహా



సమస్య: నేను గత 3 నెలలుగా నోటిపూతతో బాధపడుతున్నాను. ఏమాత్రం కారం తగిలినా నొప్పి, మంట పుడుతున్నాయి. రైబోఫ్లావిన్ మాత్రలు వాడాను. పెద్దగా ఫలితం లేదు. దీనికి కారణాలేంటి? పరిష్కారమేంటి?

సలహా: నోటిపూత (ఆఫ్థస్ అల్సర్లు) తరచూ చూసే సమస్యే. నాలుక, బుగ్గలు, పెదాల మీద ఎక్కడైనా పుండ్లు పడొచ్చు. కొందరికి చిగుళ్ల మీదా ఏర్పడొచ్చు. ఇవి చిన్నవే అయినా బాగా ఇబ్బంది కలిగిస్తాయి. ఏం తిన్నా నొప్పి, మంట వేధిస్తాయి. మీలాగే చాలామంది నోటిపూతకు ప్రధాన కారణం బి విటమిన్ల లోపమే అనుకుంటుంటారు. రైబోఫ్లావిన్ వంటి మాత్రలు కొనుక్కొని వేసుకుంటుంటారు. నిజానికివి ఎందుకు ఏర్పడతాయన్నది కచ్చితంగా తెలియదు. బి విటమిన్ల లోపంతో నోటిపూత రావటం అరుదనే అనుకోవచ్చు. దీనికి రకరకాల అంశాలు దోహదం చేయొచ్చు. కొందరికి మానసిక ఒత్తిడితో రావొచ్చు. ఇలాంటి పుండ్లు విద్యార్థుల్లో.. ముఖ్యంగా యుక్తవయసులో ఎక్కువగా చూస్తుంటాం. బుగ్గలు, పెదాల లోపలి భాగం పొరపాటున పండ్ల కింద పడటంతోనూ పుండ్లు ఏర్పడొచ్చు. కొన్నిరకాల వైరల్ ఇన్‌ఫెక్షన్లు.. ముఖ్యంగా హెర్పిస్ మూలంగానూ పుండ్లు ఏర్పడొచ్చు. కొందరికి సోడియం లారిల్ సల్ఫేట్‌తో కూడిన టూత్‌పేస్ట్, మౌత్‌వాష్‌లతోనూ తలెత్తొచ్చు. కాఫీ, గుడ్లు, ఛీజ్, మసాలాలు, పుల్లటి పదార్థాలు పడకపోవటమూ కారణం కావొచ్చు. జీర్ణాశయంలో పుండ్లకు దారితీసే హెలికోబ్యాక్టర్ పైలోరీ బ్యాక్టీరియా మూలంగానూ ఇవి ఏర్పడొచ్చు. సీలియాక్ డిసీజ్, క్రాన్స్, అల్సరేటివ్ వంటి జబ్బులూ దీనికి దారితీయొచ్చు. ల్యూపస్ వంటి స్వీయరోగనిరోధక సమస్యలతో బాధపడేవారిలోనూ చూస్తుంటాం.

మామూలుగానైతే నోటిపూత వారం, రెండు వారాల్లో దానంతటదే తగ్గుతుంది. పెద్దగా మందుల అవసరమేమీ ఉండదు. మీరు పుండ్లు ఎలా ఉన్నాయన్నది తెలియజేయలేదు. ఒకవేళ పుండ్లు పెద్దగా ఉన్నా, తరచూ వస్తున్నా, రెండు వారాలు దాటినా తగ్గకపోతున్నా, పుండ్లు పెదాల చివర్ల వరకు విస్తరిస్తున్నా, భరించలేని నొప్పి వస్తున్నా, పుండ్లతో పాటు జ్వరం వస్తున్నా చికిత్స అవసరమవుతుంది.

మీకు ఇలాంటి లక్షణాలేవైనా ఉంటే దగ్గర్లోని జనరల్ ఫిజిషియన్‌ను సంప్రదించటం మంచిది. కారణాలను విశ్లేషించి తగు చికిత్స చేస్తారు. మీకు ఏవైనా పదార్థాలు పడకపోతే వాటిని తినకపోవటం, పండ్లు కూరగాయలు ఎక్కువగా తినటం, నోటిని శు భ్రంగా ఉంచుకోవటం, ఒత్తిడిని తగ్గించుకోవటం, కంటి నిండా నిద్రపోవటం ద్వారా వీటిని నివారించుకోవచ్చు.

## కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ కు

# ఘన స్వాగతం



విశాఖపట్నం **(విజయభాను న్యూస్) :** కేంద్ర విద్య, నైపుణ్యాభివృద్ధి మరియు వ్యవస్థాపకత మంత్రి ధర్మేంద్ర ప్రధానుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి విశాఖ ఎయిర్ పోర్ట్ లో పుష్పగుచ్ఛం అందజేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం కేంద్ర మంత్రి విజయనగరం జిల్లా, చినమేడపల్లి గ్రామంలో జరుగు సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ శంఖుస్థాపన కార్యక్రమానికి ప్రత్యేక హెలికాప్టర్లో ముఖ్యమంత్రి తో కలిసి బయలు దేరి వెళ్లారు.

## ప్రపంచ అథ్లెటిక్స్ ఫైనల్స్‌కు నీరజ్ చోప్రా..

హంగేరి : భారత జావెలిన్ త్రో సంచలనం నీరజ్ చోప్రా అదిరిపోయే ప్రదర్శన చేశాడు. హంగేరీ వేదికగా జరుగుతున్న ప్రపంచ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ క్వాలిఫయర్స్ తొలి ప్రయత్నంలోనే ఈ సీజన్ అత్యుత్తమ ప్రదర్శనతో ఫైనల్‌కు దూసుకెళ్లాడు. క్వాలిఫైయింగ్ గ్రూప్-ఏలో పోటీపడిన నీరజ్ చోప్రా 88.77 మీటర్లు విసిరాడు. దీంతో ఫైనల్‌కు కటాఫ్ మార్క్ 83 మీటర్లను అధిగమించడంతో ఫైనల్‌కు చేరాడు. అలాగే ప్రపంచ అథ్లెటిక్స్ ఫైనల్‌కు చేరుకోవడంతో పారిస్ ఒలింపిక్స్‌కూ అర్హత సాధించాడు. మరో జావెలిన్ త్రో అథ్లెట్ మను తొలి రౌండ్‌లో 78.10 మీటర్లు విసరగా.. రెండో ప్రయత్నంలో 81.31 మీటర్లు విసిరాడు.

ఇక మూడో ప్రయత్నంలో 72.40 మీటర్లకు తగ్గిపోయాడు. అయితే గ్రూప్ నుంచి నీరజ్ క్వాలిఫై కాగా.. జర్మనీకి చెందిన జులియన్ వెబర్ (82.39 మీటర్లు), మను (81.31 మీటర్లు) తర్వాతి స్థానాల్లో నిలిచారు. గ్రూప్ నుంచి పాకిస్థాన్ అథ్లెట్ అర్షద్ నదీమ్ అగ్రస్థానంతో అర్హత సాధించాడు. అతడు 86.79 మీటర్లు దూరం విసిరాడు. ఆదివారం ప్రపంచ ఛాంపియన్‌షిప్ ఫైనల్ జరగనుంది. మొత్తం 12 మంది పోటీపడనున్నారు.

## ముఖ్యమంత్రి వై.యస్. జగన్ మోహన్ రెడ్డి కి ఘన స్వాగతం పలికి న మంత్రులు , ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు







విశాఖపట్నం **(విజయభాను న్యూస్) :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి విజయనగరం జిల్లా , చినమేడపల్లి గ్రామంలో సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ శంఖుస్థాపన కార్యక్రమంలో భాగంగా పాల్గొనేందుకు ఆయన శుక్రవారం ఉదయం ప్రత్యేక విమానంలో విజయవాడ నుండి విశాఖ విమానాశ్రయానికి ఉదయం గం.10.10 ని లకు చేరుకున్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖ మాత్యులు బూడి ముత్యాల నాయుడు, పరిశ్రమలు, ఐటీ కమ్యూనికేషన్ శాఖ మాత్యులు గుడివాడ అమర్నాథ్, టిటిడి మాజీ చైర్మన్ వై వి సుబ్బారెడ్డి, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ, ఎంపీలు ఎం వి వి సత్యనారాయణ, బి.సత్యవతి, మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, డి సి సి బి చైర్మన్ కోలా గురువులు, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ మల్లికార్జున, పోలీస్ కమిషనర్ త్రివిక్రమ్ వర్మ , జీవీఎంసీ కమిషనర్ సాయి కాంత్ వర్మ,జాయింట్ కలెక్టర్ కేఎస్ విశ్వనాథన్, ఆర్డీవో హుస్సేన్ సాహెబ్ తదితరులు పుష్ప గుచ్చాలు అందజేసి ముఖ్యమంత్రి కి ఘన స్వాగతం పలికారు.

అనంతరం ముఖ్యమంత్రి ప్రత్యేక హెలికాప్టర్లో గం.10.20 ని లకు విజయనగరం జిల్లా కు బయలుదేరి వెళ్లారు.













# అట్టహాసంగా ఏయూలో "ఇండియా ఆన్ ద మూన్ "

**- 400 అడుగుల జాతీయ జెండాతో ఎన్‌సీసీ విద్యార్థుల ప్రదర్శన**

**- ప్రారంభించిన ఏయూ వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి**




ఆంధ్రవిశ్వవిద్యాలయం **(విజయభాను న్యూస్) :** ఆంధ్రవిశ్వ విద్యాలయంలో ' ఇండియా ఆన్ ద మూన్' పేరిట నిర్వహించిన జాతీయ జెండా ఆవరిష్కరణ ర్యాలీ అట్టహాసంగా జరిగింది. ఇటీవల మూన్‌పై చంద్రయాన్-3 అడుగుపెట్టిన సందర్భాన్ని పురస్కరించుకొని ఆంధ్రవిశ్వ విద్యాలయం ఇంజినీరింగ్ కళాశాల ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ విభాగాల ఆధ్వర్యంలో శుక్రవారంఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏయూ వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని 400 అడుగుల జాతీయ జెండా ర్యాలీని ఇంజినీరింగ్ కళాశాల ప్లేస్‌మెంట్ సెల్ ఆవరణం నుంచి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇండియా మూన్ మిషన్ విజయవంతం కావడంతో ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు లభించిందన్నారు. ఏయూ ఇంజినీరింగ్ కళాశాల ఎమ్మెస్సీ ఎలక్ట్రానిక్స్ విభాగానికి చెందిన పూర్వవిద్యార్థి ఈ మిషన్‌కు ప్రాతినిధ్య వహించడం ఏయూకు గర్వకారణం అన్నారు. ఇదే స్ఫూర్తితో ఏయూతో పాటు దేశ యువత ఆకాశమే హద్దుగా రాణించాలని పిలుపునిచ్చారు. విశ్వగురువుగా భారతదేశాన్ని నిలపాలని ఆకాంక్షిస్తున్న దేశ ప్రధాని నరేంద్రమోడి, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిల ఆకాంక్షకు అనుగుణంగా యువత లక్ష్యాలను ఏర్పరచుకొని అద్భుతాలు సృష్టించాలన్నారు.

అనంతరం ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ఏయూ హెలీప్యాడ్ గ్రౌండ్ వరకు ఈ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏయూ రెక్టార్ ఆచార్య కె.సమత, ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, ఏయూ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య శశిభూషణ్‌రావు, ఆచార్య విశ్వేశ్వరరావు, ఆచార్య డీఏ నాయుడు, ఆచార్య శోభశ్రీ, ఆచార్య వెంకటరావు, ఆచార్య షోరోన్ రాజు, ఆచార్య పల్లవి, ఆచార్య యుగంధర్, ఆచార్య ఇమ్మానియేల్‌రాజు తదితరులు పాల్గొన్నారు.



మాజీ మంత్రివర్యులు విశాఖ ఉత్తర నియోజకవర్గ శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు ప్రముఖ చలనచిత్ర హీరో అల్లు అర్జున్ కి ఉత్తమ జాతీయ నటుడిగా అవార్డు రావడం తనకు ఎంతో ఆనందం కలిగించిందని హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ మొట్టమొదటిసారిగా తెలుగు ఇండస్ట్రీ నుంచి ఒక హీరోకి ఉత్తమ జాతీయ నటుడిగా అవార్డు రావడం ఎంతో ఆనందదాయకమని, అలాగే తెలుగు చిత్ర పరిశ్రమ నుంచి అనేక అవార్డులు రావడం మొన్న ఇటీవల అందుకున్న అర్ అర్ అర్ సినిమా కు అలాగే నేడు అల్లు అర్జున్ కి ఈ రకంగా తెలుగు చిత్ర పరిశ్రమ అభివృద్ధి చెందుతుందని, మరింత అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నట్టు మరియు అవార్డు వచ్చినందుకు అల్లు అర్జున్ తండ్రి అల్లు అరవింద్ కి శుభాకాంక్షలు తెలిపారు.

## బెర్కాడియా సంస్థతో గీతం ఎంఓయు




సాగర్‌నగర్ **(విజయభాను న్యూస్) :** అమెరికా, మెక్సికో, కెనడా, యూరప్ మరియు ఆషియా దేశాలలో అతి పెద్ద రియల్‌ఎస్టేట్ ఫైనాన్స్ కంపెనీలలో ఒకటైన బెర్కాడియా సంస్థతో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం శుక్రవారం తేది:25-08-2023న అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకుంది. ఈ మేరకు గీతం అకడమిక్ ప్రోవైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జయశంకర్ వారియర్ సమక్షంలో గీతం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్ మరియు బెర్కాడియా సర్వీసెస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరక్టర్ సుదీప్తో ముఖర్జి ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. ఎంఓయులో భాగంగా గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ మరియు గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ విద్యార్థులకు ఇంటర్న్‌షిప్‌లు, ప్రాంగణనియామకాలలో సహకారంతో పాటు నిపుణులతో ప్రసంగాలను ఏర్పాటు చేయనున్నారు. అలాగే అధ్యాపకులకు ఫ్యాకల్టీ డవలప్‌మెంట్ ప్రోగ్రామ్ నిర్వహించాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా గీతం అకడమిక్ ప్రోవైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జయశంకర్ వారియర్ మాట్లాడుతూ విద్యాలయాలకు పరిశ్రమలకు మధ్య మెరుగైన సంబంధాల ద్వారా యువతో నైపుణ్యం పెరుగుతుందన్నారు. గీతం విశ్వవిద్యాలయం ఇప్పటికే పలు పరిశ్రమలతో అవగాహన ఒప్పందాలను కుదుర్చుకుందని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ విద్యార్థులతో బెర్కాడియా సర్వీసెస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరక్టర్ సుదీప్తో ముఖర్జి ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు. గీతం కెరీర్ గైడెన్స్ సెంటర్ డైరక్టర్ వంశీ కిరణ్ సోమయాజుల తదితరులు పాల్గొన్నారు.

# రక్షణలో 'ఆత్మనిర్భర్త'కు పెద్ద ప్రోత్సాహం

**- భారత నావికాదళానికి ఐదు ఫ్లీట్ సపోర్ట్ షిప్‌ల కోసం హెచ్ఎస్ఎల్‌తో రూ.19,000 కోట్ల ఒప్పందం**

ములగాడ( విజయభాను న్యూస్) : రక్షణ మంత్రిత్వ శాఖ, ఆగష్టు 25, 2023న, భారతీయ నావికాదళం కోసం ఐదు ఫ్లీట్ సపోర్ట్ షిప్‌ల కొనుగోలు కోసం విశాఖపట్నంలోని హిందుస్థాన్ షిప్‌యార్డ్ లిమిటెడ్ తో ఒప్పందంపై సంతకం చేసింది. రూ.19,000 కోట్లు. ఈ నౌకలను విశాఖపట్నంలోని హెచ్ఎస్ఎల్ స్వదేశీ డిజైన్‌తో రూపొందించినందున రక్షణ తయారీలో స్వావలంబన లక్ష్యాన్ని సాధించడంలో ఇది ఒక పెద్ద ప్రోత్సాహం. భద్రతపై కేబినెట్ కమిటీ ఆగస్టు 16, 2023న జరిగిన సమావేశంలో ఈ నౌకల కొనుగోలుకు ఆమోదం తెలిపింది.

దింతో షిపయార్డ్ యాజమాన్యం, అధికారులు,కార్మికులు, హర్షం వ్యక్తం చేశారు.



VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com